# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 09 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 251 / పేజీలు : 8 / వెల : రూ.5/-




మోహినీ అవతారంలో గోవిందుడు..

## కేంద్ర మంత్రి కుమారస్వామితో చంద్రబాబు భేటీ

సెయిల్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనంపై కీలక చర్చ



**ఢిల్లీ :** రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు వరుస సమావేశాలతో బిజీబిజీగా ఉన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయిన చంద్రబాబు.. తాజాగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో సమావేశమయ్యారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసానికి వచ్చిన కేంద్రమంత్రిని చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. సెయిల్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనంపై కీలక చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎంపీలు భరత్, లావు శ్రీకృష్ణదేవ రాయలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతోనూ చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ఆయన వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

2



## ఏపీ ప్రజలకు అలెర్ట్.. !

వచ్చే 24 గంటల్లో రాయలసీమకు భారీ వర్షాలు

## తెలంగాణ ప్రభుత్వ చారిత్రాత్మక... నిర్ణయం..!!

గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా..

- ▶▶ గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటు చేసింది
- ▶▶ ఎండమావులు దాహం తీర్చలేవు..
- ▶▶ ఎడారి దేశంలో పనికిపోతే అప్పులు తీరవు..
- ▶▶ ప్రవాసి ప్రజావాణి పేరుతో ఫిర్యాదులను స్వీకరించనుంది
- ▶▶ గురుకులాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు
- ▶▶ ఎడారి దేశంలో పనికిపోతే అప్పులు తీరవు..
- ▶▶ దీపానికి అట్రాక్ట్ అయ్యే పురుగుల్లా.. గల్ఫ్ దేశాలకు ఎగిరిపోయి..
- ▶▶ అక్కడే పిట్టల్లా రాలిపోతున్నారు...

2



ఎండమావులు దాహం తీర్చలేవు.. ఎడారి దేశంలో పనికిపోతే అప్పులు తీరవు.. దీపానికి అట్రాక్ట్ అయ్యే పురుగుల్లా.. గల్ఫ్ దేశాలకు ఎగిరిపోయి.. అక్కడే పిట్టల్లా రాలిపోతున్నారు.

తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటు చేసింది. గల్ఫ్‌లో కార్మికులు చనిపోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనుంది ప్రభుత్వం. ప్రవాసి ప్రజావాణి పేరుతో ఫిర్యాదులను స్వీకరించనుంది. గురుకులాల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఎండమావులు దాహం తీర్చలేవు.. ఎడారి దేశంలో పనికిపోతే అప్పులు తీరవు.. దీపానికి అట్రాక్ట్ అయ్యే పురుగుల్లా.. గల్ఫ్ దేశాలకు ఎగిరిపోయి.. అక్కడే పిట్టల్లా రాలిపోతున్నారు. అప్పులు తీర్చలేక.. పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబాలు పడే ఆవేదన వినే వారే కరువయ్యారు. స్థానికంగా ఉపాధి కల్పించని ప్రభుత్వాలు కనీసం పొరుగు దేశం నుంచి వారి శవాలను కూడా

## బాలికపై అఘాయిత్యం... అమానుషం!!

- ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపు
- ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలి
- ప్రభుత్వపరంగా అన్ని విధాలా బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు సహాయసహకారాలు
- ముద్దాయికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాము
- ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి
- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విచారం వ్యక్తం

**పిఠాపురం:** పిఠాపురం పట్టణానికి చెందిన మైనర్ బాలికపై మాధవపురం డంపింగ్ యార్డు దగ్గర జరిగిన అఘాయిత్యం గురించి తెలిసి చాలా బాధ కలిగిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఆ సమయంలో అప్రమత్తమైన స్థానికులు నిందితుణ్ణి పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో ఈ అఘాయిత్యం వెలుగులోకి వచ్చిందని, లేదంటే నిందితుడుఇ తప్పించుకోవడానికి ఆస్కారం కలిగేదని అన్నారు. ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. " ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలి. ఈ దుస్సంఘటన గురించి తెలిసిన వెంటనే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించాను. ప్రభుత్వపరంగా అన్ని విధాలా బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు సహాయసహకారాలు అందచేస్తాము. ముద్దాయికి కఠిన శిక్ష పడేలా చర్యలు



తీసుకుంటాము. ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. స్థానిక జనసేన నాయకులను కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, సహాయం అందించాలని ఆదేశించాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## హరియాణాలో కమలం.. హ్యాట్రిక్..!



హర్యానాలో మొదట్లో కాంగ్రెస్‌కి ఆశాజనకంగా కనిపించిన కొన్ని గంటల్లోనే మలుపు తిరిగింది. కౌంటింగ్ మొదటి రౌండ్లలో కాంగ్రెస్‌ను ముందంజలో కొనసాగింది. అయితే అనూహ్యంగా బీజేపీ లీడింగ్ వచ్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ హర్యానాలో ఆధిక్యంలోకి వచ్చింది. ప్రస్తుతం బీజేపీ 48 స్థానంలో, కాంగ్రెస్ 37 స్థానంలో ఆధిక్యంలో ఉంది. హర్యానాలో పదేళ్ల తర్వాత పీఠం ఎక్కాలని కాంగ్రెస్ ఎంతోగాను భావించింది. కాంగ్రెస్ ప్రస్తుతం జులానా, నుహ్‌తో సహా 28 స్థానాలను గెలుచుకుంది. లద్వా, ఫరీదాబాద్ సహా 29 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. హర్యానాతో పాటు జమ్మూకశ్మీర్‌లోనూ ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. 2014 తర్వాత J&Kలో జరుగుతున్న మొదటి ఎన్నికలు ఇది. ఇక్కడ NC-కాంగ్రెస్ కూటమి సమిష్టిగా 47కి సగం మార్కును దాటింది. కాగా ఎగ్జిట్ పోల్స్ హర్యానాలో కాంగ్రెస్ గెలుస్తుందని అంచనా వేసింది. దీంతో ఫలితం తమకు అనుకూలంగా వస్తుందని కాంగ్రెస్ నాయకులు భావించారు కౌంటింగ్ మొదట్లో కాంగ్రెస్ అభ్యర్థులు లీడింగ్‌లో ఉండడంతో ఆ పార్టీ నాయకులు ముందస్తు సంబరాలు కూడా చేసుకున్నారు. హర్యానాలో ఓటర్లు బీజేపీకి మరోసారి పట్టం కట్టారు. ఇటీవలే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి హిందీ హార్ట్‌ల్యాండ్ అయిన ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలో ఎదురుదెబ్బ తగిలింది. దీంతో హర్యానాలో బీజేపీకి ఓటమి తప్పదని అందరూ భావించారు. కానీ బీజేపీ హర్యానా అసెంబ్లీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని వ్యూహాలు రచించింది. జమ్మూకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమరయ్యాయి. ముఖ్యంగా హర్యానాలో కాంగ్రెస్ అధికారంలోకి పక్కా వస్తుందని, జమ్మూకశ్మీర్‌లో హంగ్ ఏర్పాడుతుందని 90 శాతం ఎగ్జిట్ పోల్స్ చెప్పాయి. హర్యానాలో బీజేపీ అధికారం దిశగా అధిక్యం కొనసాగుతుంది. జమ్మూకశ్మీర్‌లో కాంగ్రెస్ ఎన్‌సీ కూటామి అధిక్యత కనబరుస్తుంది.

### ఎగ్జిట్ పోల్స్‌ను తలకిందులు చేస్తూ పుంజుకొంది ఇలా..
### హరియాణాలో వేగంగా పుంజుకొన్న భాజపా

- ▶▶ సామాజిక ఇంజనీరింగ్ నుంచి ఎన్నికల వ్యూహాల వరకు అన్నింటికి పదును పెట్టింది
- ▶▶ మోదీ-షా ద్వయం అన్నీ తామై రాష్ట్రంలో పార్టీని నడిపించారు
- ▶▶ ఫలితంగా ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తల్లకిందులు చేస్తూ హ్యాట్రిక్ విజయం నమోదు
- ▶▶ భాజపా సోషల్ ఇంజనీరింగ్ కూడా బలంగానే పనిచేసిందనే ప్రచారం జరిగింది
- ▶▶ రాష్ట్రంలో జాట్ వర్గం కాంగ్రెస్ ఛత్రం కింద ఏకమవుతోందని భాజపా గ్రహించింది
- ▶▶ అగ్రకులాలు, పంజాబీలపై భాజపా ఎక్కువగా ఆధారపడింది
- ▶▶ పార్టీ రాష్ట్ర పగ్గాలను బ్రాహ్మణవర్గానికి చెందిన మోహన్‌లాల్ బదోలికి అప్పగించింది
- ▶▶ ప్రతీ 50 ఓట్లకు ఓ ఉద్యోగాన్ని ఇస్తామంటూ కాంగ్రెస్ నేతలు కొందరు ప్రచారం చేశారు.
- ▶▶ సిఫార్సుల ఆధారంగా కొలువులంటూ చేసిన ప్రచారం ప్రతిభావంతులైన యువతను భయపెట్టింది
- ▶▶ దీనిని భాజపా బలంగా ఓట్ల రూపంలో మలుచుకొంది
- ▶▶ ఎన్నికల్లో భారీ ఎత్తున పాల్గొని ఓటు వేయడం కమలానికి కలసివచ్చింది
- ▶▶ ఈ ఎన్నికలను రాష్ట్రస్థాయిలోనే పోరాడేట్లు భాజపా హైకమాండ్ వ్యూహ రచన చేసింది

2 లో

లోక్‌సభ ఎన్నికల్లో తగిలిన షాక్ నుంచి హరియాణాలో భాజపా వేగంగా పుంజుకొంది. సామాజిక ఇంజినీరింగ్ నుంచి ఎన్నికల వ్యూహాల వరకు అన్నింటికి పదును పెట్టింది. మోదీ-షా ద్వయం అన్నీ తామై రాష్ట్రంలో పార్టీని నడిపించారు. ఫలితంగా ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తల్లకిందులు చేస్తూ హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది.

పార్లమెంట్ ఎన్నికల్లో హరియాణాలో సీట్లు తగ్గడంతో భాజపా అప్రమత్తమైంది. దీనిని ఉపేక్షిస్తే.. రాష్ట్రం చేజారే ప్రమాదం ఉందని భావించింది. అభ్యర్థుల ఎంపిక నుంచి కుల సమీకరణల వరకు కసరత్తు చేసింది. ముఖ్యంగా జాతీయ స్థాయి నేతలతోకాకుండా.. రాష్ట్ర స్థాయిలోనే భాజపా ఈ పోరాటం చేయడం విశేషం. ప్రీపోల్స్, పోస్ట్ పోల్ సర్వేలు ప్రభుత్వ వ్యతిరేకత బలంగా ఉందని కోడై కూసినా.. ప్రజలు మాత్రం కమలదళానికే పట్టం కట్టారు.

**భాజపా బలమైన సోషల్ ఇంజినీరింగ్..** భాజపా సోషల్ ఇంజినీరింగ్ కూడా బలంగానే పనిచేసిందనే ప్రచారం జరిగింది. రాష్ట్రంలో జాట్ వర్గం కాంగ్రెస్ ఛత్రం కింద ఏకమవుతోందని భాజపా గ్రహించింది. దీనికి రెజ్లర్ల ఆందోళన కూడా తోడవడంతో బలమైన ఓబీసీ వర్గాన్ని తమ వైపునకు తిప్పుకొనేందుకు నాయబ్ సింగ్ సైనీకి అధికార పగ్గాలు అందించింది. దీంతో ఆ రాష్ట్రంలో జాట్ వర్సెస్ ఇతరులు అన్న పోరాటంలో పైచేయి సాధించింది. దీనికి తోడు దళితుల్లో బలమైన జాటవ్‌లు కాంగ్రెస్ పక్షం వహించగా.. వారిలో మిగిలిన కులాలు భాజపా వైపు మళ్లాయి.


సూర్య

బుధవారం 09 అక్టోబర్, 2024

# హరియాణాలో కమలం హ్యాట్రిక్..!

**(మొదటిపేజి తరువాయి)** అగ్రకులాలు, పంజాబీలపై భాజపా ఎక్కువగా ఆధారపడింది. ఈక్రమంలో లోక్‌సభ ఎన్నికల్లో నష్టంతో వెంటనే తేరుకొని.. పార్టీ రాష్ట్ర పగ్గాలను బ్రాహ్మణ వర్గానికి చెందిన మోహన్‌లాల్ బదోలికి అప్పగించింది. రాష్ట్రంలో ఈ వర్గం ఓట్లు 7.5శాతం ఉంటాయి. 11 సీట్లను ఈ వర్గానికి కేటాయించింది. సాధారణంగా రాష్ట్రంలోని అగ్రకులాలు, పంజాబీల్లో ఎక్కువ కుటుంబాలు దేశ విభజన తర్వాత వలసవచ్చి స్థిరపడ్డవే. వీరు గ్రాండ్ ట్రంక్‌రోడ్ మార్గంలోని అర్బన్ నియోజకవర్గాల్లో అధికంగా ఉంటారు. 2014, 2019 ఎన్నికల్లో వీరే భాజపాకు మద్దతుగా నిలిచారు. మరోవైపు కాంగ్రెస్ జాట్-దళిత్ కూటమి ఏర్పాటుచేసింది. భాజపా యాంటీ జాట్ కూటమితో హస్తం పార్టీ దూకుడు తగ్గించాల్సి వచ్చింది. ముఖ్యంగా జాట్ వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే.. అర్బన్ ఓట్లను కోల్పోవచ్చనే ఆందోళన చెందింది. దీంతో సీఎం అభ్యర్థి పేరు ప్రకటనను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.

**భాజపా బలాలు..** ఈ ఏడాది ప్రారంభంలో జేజేపీ హఠాత్తుగా మద్దతు ఉపసంహరించిన సమయంలో పార్టీ అధికారం చేజారకుండా కాపాడుకోగలగడం ఎన్నికల్లో కలిసొచ్చింది. మహిళలు కేంద్రంగా భాజపా ఎన్నికల ప్రచారం సాగింది. ఫలితంగా అతివల్లో ఆ పార్టీపై కొంత సానుకూలత ఉంది. రైతు ఆందోళన వల్ల వచ్చిన ప్రతికూల ఇమేజీ నుంచి బయటపడటానికి ఈ ఏడాది ఆగస్టులో 24 పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని నిర్ణయించింది. ఓ రకంగా ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించిందనే చెప్పాలి. ఈసారి నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి 10 ఇండస్ట్రియల్ కారిడార్లను రాష్ట్రానికి తీసుకొస్తామన్న హామీ యువతపై పనిచేసింది. వీటిద్వారా 50,000 ఉద్యోగాలు




ఇస్తామని పార్టీ పేర్కొంది. అగ్నివీర్‌ల అంశం రాష్ట్రంలో కమలం పార్టీని చాలాకాలం ఇబ్బందిపెట్టింది. దీనికి చెక్‌పెడుతూ.. వారికి 10శాతం రిజర్వేషన్లు ఇస్తామనడంతో పాటు.. బ్యాంకు రుణాల మంజూరు సరళతరం చేస్తామన్న హామీ పని చేసింది. నీరజ్ స్వర్ణపతకం సాధించిన తర్వాత ఆ రాష్ట్రంలో స్పోర్ట్స్ కల్చర్‌ను భాజపా సర్కారు బాగా ప్రోత్సహించిందన్న పేరు కూడా యువతలో మంచి ఇమేజీని తీసుకొచ్చింది. టాప్స్(టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీం) వంటి అంశాలు కలిసొచ్చాయి. తాజాగా తాము తిరిగి ప్రభుత్వంలోకి వస్తే 'ఒలింపిక్ నర్సరీ'లను ఏర్పాటుచేస్తామని ఆ పార్టీ పేర్కొంది. అసలే ప్రభుత్వ ఉద్యోగాల్లో అవినీతి తీవ్రంగా ఉందని యువత మథనపడుతుంటే.. ప్రతీ 50 ఓట్లకు ఓ ఉద్యోగాన్ని ఇస్తామంటూ కాంగ్రెస్ నేతలు కొందరు ప్రచారం చేశారు. సిఫార్సుల ఆధారంగా కొలువులంటూ చేసిన ప్రచారం ప్రతిభావంతులైన యువతను భయపెట్టింది. దీనిని భాజపా బలంగా ఓట్ల రూపంలో మలుచుకొంది. మేవాత్‌లో కొంతకాలం క్రితం జరిగిన అల్లర్లతో కొన్ని వర్గాల ఓటర్లు భాజపాకు అనుకూలంగా మారారు. ఎన్నికల్లో భారీ ఎత్తున పాల్గొని ఓటు వేయడం కమలానికి కలిసివచ్చింది. మోదీ ఈ సారి హరియాణాలో ఎన్నికల్లో ర్యాలీలను గణనీయంగా తగ్గించుకొని కేవలం నాలుగుకే పరిమితం చేశారు. ఈ ఎన్నికలను రాష్ట్రస్థాయిలోనే పోరాడేట్లు భాజపా హైకమాండ్ వ్యూహ రచన చేసింది.

**ప్రభుత్వ వ్యతిరేకతకు కళ్లెం వేసేలా..** ప్రభుత్వ వ్యతిరేకతకు కళ్లెం వేసేలా.. ముఖ్యమంత్రి ఖట్టర్‌ను మార్చేసిన భాజపా దాదాపు సగంమంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లను నిరాకరించింది. దీంతో ఇప్పటికే స్థానిక ప్రజాప్రతినిధులపై ఉన్న బలమైన వ్యతిరేకతకు చెక్ పెట్టినట్లైంది. మొత్తం 60 మంది కొత్తవారికి అవకాశాలు ఇచ్చింది. మంజూ హుడా, యోగేషన్ బైరాగి, కృష్ణకుమార్, ఆర్తిసింగ్ రావ్ వంటి వారున్నారు.

**అహిర్వాల్ బెల్ట్ అండగా..** భాజపాకు అహిర్వాల్ బెల్ట్ ఈసారి కూడా బలమైన అండగా నిలిచింది. గురుగ్రామ్, రేవరి, మహేంద్రఘఢ్ ప్రాంతాలు దీనిలోకి వస్తాయి. ఈ బెల్ట్‌లోని 28 అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా అర్బన్ ఓటర్లు ఉన్నారు. వారు కమలం పక్షం వహించడం కలిసొచ్చే అంశం. 2019లో హరియాణాలో మిగిలిన ప్రాంతాల్లో సీట్లు తగ్గినా.. ఈ ప్రాంతం మాత్రం గతం కంటే ఒకటి ఎక్కువే భాజపాకు అందించింది. లోక్‌సభ ఎన్నికల్లో గురుగ్రామ్, రోహ్‌తక్, భివానీ-మహేంద్రఘఢ్‌లోని 11అసెంబ్లీ సెగ్మెంట్లలో 10 కమలం పక్షమే వహించాయి.

## తెలంగాణ ప్రభుత్వ... చారిత్రాత్మక నిర్ణయం..!!

**(మొదటిపేజి తరువాయి)** రప్పించలేకపోతున్నాయి. మోడు వారిని జీవితాల్లో ఏ రేడు వెలుగులు నింపుతాడోనని కళ్లలో వత్తులేసుకుంటున్నారు బాధితులు. ఈ నేపథ్యంలోనే




తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తూ దురదృష్టవశాత్తూ మరణించిన తెలంగాణ ప్రవాసీ కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. దీనికి సంబంధించి జీవో నెంబర్ 216 ద్వారా అధికారిక ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి.

**కార్మిక సంక్షేమానికి తొలి అడుగు :** తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిసారిగా గల్ఫ్ ప్రాంతాల్లో పనిచేస్తున్న వలస కార్మికుల సంక్షేమం కోసం ఈ విధమైన ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం గమనార్హం. ఈ నిర్ణయం లక్షల మంది గల్ఫ్ కార్మికులకు ఉపయోగపడనుంది.

**ఎవరికి వర్తిస్తుంది..?:** ఈ ఎక్స్‌గ్రేషియా బ్రెహెయిన్, కువైట్, ఒమాన్, ఖతార్, సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి 7 గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న తెలంగాణ వలస కార్మికులకు వర్తిస్తుంది. 2023 డిసెంబర్ 7 లేదా ఆ తర్వాత చనిపోయిన గల్ఫ్ కార్మికులకు ఇది అమలులోకి వస్తుంది. మరణానికి కారణం ఏదైనా ఈ పరిహారం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది, అంటే సహజ మరణం, ప్రమాదం, అనారోగ్యం, లేదా ఏదైనా ప్రమాదకర పరిస్థితుల్లో మరణించిన వారికి ఇది వర్తిస్తుంది.

**పరిహారం కోసం దరఖాస్తు విధానం:** ఈ ఎక్స్‌గ్రేషియా కోసం గల్ఫ్ ప్రాంతాల్లో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులు అంటే జీవిత భాగస్వామి, పిల్లలు లేదా తల్లిదండ్రులు తమ స్థానిక జిల్లా కలెక్టర్‌కి దరఖాస్తు చేసుకోవాలి. మరణం జరిగిన తేదీ లేదా మృతదేహం స్వీకరించిన తేదీ నుంచి 6 నెలలలోపు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.

**దరఖాస్తు చేసేటప్పుడు సమర్పించాల్సిన సర్టిఫికెట్లు:** మరణ ధృవీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్)... రద్దు చేసిన పాస్‌పోర్ట్... గల్ఫ్ లేదా ఇరాక్ దేశాల్లో పని చేసిన రుజువు (వర్క్ వీసా,ఉద్యోగ ఒప్పందం వంటి పత్రాలు)..అర్హులైన కుటుంబసభ్యుల బ్యాంకు ఖాతా వివరాలు

**తెలంగాణ ప్రభుత్వ సంకల్పం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ వలస కార్మికుల ఈ ఎక్స్‌గ్రేషియా పరిహారం గల్ఫ్ కార్మికులకు భరోసా కలిగించే కీలక చర్యగా నిలుస్తుందంటున్నారు కాంగ్రెస్ NRI నేతలు.

## ఏపీ ప్రజలకు అలెర్ట్..!!

**వచ్చే 24 గంటల్లో రాయలసీమకు భారీ వర్షాలు**

ఉత్తర కోస్తా తమిళనాడు నుండి లక్షద్వీప్ & పక్కనే ఉన్న ఆగ్నేయ అరేబియా సముద్రం ప్రాంతములో నున్న ఉపరితల ఆవర్తనం వరకు వున్న ఉపరితల ద్రోణి, కేరళ మీదుగా సగటు సముద్ర మట్టానికి 1. 5కి.మీ. ఎత్తులో విస్తరించి ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఆగ్నేయ దిశగా గాలులు వీస్తాయి.

**రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు :- ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం:-**

**ఈరోజు, రేపు :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**ఎల్లుండి :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది .

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :- ఈరోజు ,రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది .

**రాయలసీమ :ఈరోజు, రేపు :-** భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది . తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**ఎల్లుండి :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

## జాతీయ రహదారులపై మెరుగైన సౌకర్యాలు.. కొత్త పాలసీని ప్రారంభించిన గడ్కరీ

**జాతీయ రహదారుల వెంబడి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఉద్దేశించిన కొత్త పాలసీని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు.**

**ఢిల్లీ:** జాతీయ రహదారుల వెంబడి మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. హైవేలపై ప్రయాణించే వారికి స్వచ్ఛమైన టాయిలెట్లు, బేబీ కేర్ రూమ్స్ వంటి సౌకర్యాలు లభించనున్నాయి. దీనికోసం ఉద్దేశించిన హంసఫర్ పాలసీని (%ఎబఎఖుటుతీ ూశశ్రీఱఎ%) కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ (%చీఊఅఅ +ుఎఖుతీఅ%) మంగళవారం ప్రారంభించారు. ఈ పాలసీ ప్రకారం పెట్రోల్ పంపుల వద్ద టాయిలెట్లతో పాటు వీల్‌ఛైర్లు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, పార్కింగ్, డార్మిటరీ, ఫుడ్ కోర్టు, ఏటీఎం, వాహనాల రిపేరింగ్ షాప్, ఫార్మసీ వంటివి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయంటూ ఆ మంత్రిత్వశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ విధానం వల్ల జాతీయ రహదారులపై ప్రయాణికులకు మెరుగైన, ఆనందదాయకమైన ప్రయాణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంతో పాటు కొత్తగా ఉద్యోగాలు సృష్టి జరుగుతుందని చెప్పారు. తద్వారా ఆయా సౌకర్యాలు అందించే వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. ప్రయాణికులకు రానున్న రోజుల్లో మెరుగైన సేవలకు హంసఫర్ అనేది పర్యాయపదంగా మారనుందని చెప్పారు. ప్రయాణికులతో పాటు డ్రైవర్లకూ జాతీయ రహదారుల వెంబడి సేవలు లభిస్తాయన్నారు.

# రూ.10 వేల అప్పు తీర్చమన్నందుకు ఎంతకు తెగించాడు..!

**అది తెనాలిలోని బుర్రి పాలెం రోడ్డు.. కొద్దీ రోజుల క్రితం తెల్లవారుజామునే వాకింగ్‌కు వెళ్లిన వాళ్లకి అక్కడ ఒక శవం కనిపించింది. కొంతమంది పోలీసులకు ఫోన్ చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు మృతుడు కోటేశ్వరావుగా గుర్తించారు. కొద్దీ కాలం పోలీసు వాహనాలకు ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేశాడని అయితే గత కొంతకాలంగా హైదరాబాద్‌లో ఉంటూ బౌన్సర్‌గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. అయితే కోటేశ్వరావు వంటిపై కత్తి గాట్లు ఉండటంతో అది హత్యగా భావించిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.**

ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలిలోని బుర్రి పాలెం రోడ్డు.. కొద్దీ రోజుల క్రితం తెల్లవారుజామునే వాకింగ్ కు వెళ్లిన వాళ్లకి అక్కడ ఒక శవం కనిపించింది. కొంతమంది పోలీసులకు ఫోన్ చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు మృతుడు కోటేశ్వరావుగా గుర్తించారు. కొద్దీ కాలం పోలీసు వాహనాలకు ప్రైవేటు డ్రైవర్‌గా పనిచేశాడని అయితే గత కొంతకాలంగా హైదరాబాద్‌లో ఉంటూ బౌన్సర్‌గా పనిచేస్తున్నట్లు గుర్తించారు. అయితే కోటేశ్వరావు వంటిపై కత్తి గాట్లు ఉండటంతో అది హత్యగా భావించిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. అయితే హత్యకు ముందు రాత్రి కోటేశ్వరావు తన స్నేహితుడు ఆదాం షఫీతో ఉన్నట్లు కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెప్పాడు. ఈ క్లూ ఆధారంగా పోలీసులు ఆదాం షఫీని అదుపులోకి తీసుకొని



ప్రశ్నించారు. అయితే గతంలో వీరిద్దరూ మంచి స్నేహితులని అయితే హత్య చేయాల్సినంత గొడవలు ఇద్దరి మధ్య ఏమీ లేవని మొదట కుటుంబసభ్యులు భావించారు. అయితే పోలీస్ విచారణలో షఫీ విస్తుపోయే నిజాలు బయట పెట్టాడు. కొద్దీ రోజుల క్రితం కోటేశ్వరావు వద్ద నుంచి షఫీ పదివేల రూపాయల అప్పు తీసుకున్నాడు. అప్పటి నుంచి హైదరాబాద్‌లోనే ఉంటున్న కోటేశ్వరావు తరుచూ ఫోన్ చేసి అప్పు తీర్చాలని అడిగేవాడు. దీంతో మనస్థాపానికి గురైన షఫీ కోటేవ్వరావుపై కక్ష పెంచుకున్నాడు. వెంటనే ఒక కత్తి కొనుగోలు చేశాడు. మద్యం సేవిద్దామని తెనాలి రావాల్సిందిగా కోటేశ్వరావుకు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో తెనాలి వచ్చిన కోటేశ్వరావు షఫీతో కలిసి బుర్రిపాలెం రోడ్డులో వారిద్దరూ కలిసి మద్యం సేవించే ప్రాంతానికి వెళ్లారు. ఫుల్‌గా మద్యం సేవించారు. ఈక్రమంలోనే కోటేశ్వరావు మరోసారి షఫీ వద్ద అప్పు ప్రస్తావన తీసుకొచ్చాడు. ఇందుకోసమే ఎదురు చూస్తున్న షఫీ వెంటనే తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి పారిపోయాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న కోటేశ్వరావు వెంటనే చనిపోయాడు. తెల్లవారిన తర్వాతే కోటేశ్వరావు హత్య గురించి బయట పడింది. అయితే పోలీసులు విచారణలో షఫీ ఎందుకు హత్య చేయాల్సి వచ్చిందో పూసగుచ్చినట్లు చెప్పాడు. దీంతో షఫీని అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## తెలంగాణలో మోటార్ వెహికిల్ యాక్ట్ మరింత కఠినతరం..

**తెలంగాణలో మోటార్ వెహికిల్ యాక్ట్ మరింత కఠినతరం కాబోతోంది. కాలుష్య నియంత్రణతోపాటు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కఠిన చర్యలకు శ్రీకారం చుడుతోంది. వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు.. పలు రాష్ట్రాల్లో అమల్లో ఉన్న వాహన్ సారథి పాలసీని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది.**

తెలంగాణ రవాణాశాఖలో పలు కీలక మార్పులు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్. ప్రధానంగా.. వెహికిల్ స్క్రాప్ పాలసీ, వాహనాల ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్లు, వాహన్ సారథి పోర్టల్ అమలు, ట్రాఫిక్ రూల్స్ కఠినతరం చేయడం, అవగాహన కల్పించడం లాంటి అంశాలపై ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. దానిలో భాగంగా.. దేశంలోని 28 రాష్ట్రాలు ఇప్పటికే అమలు




చేస్తున్న భారత మోటారు వాహన చట్టంలోని వాహన్ సారిథి తెలంగాణలోనూ అమలు చేయబోతున్నామన్నారు. దీని ద్వారా వాహనదారులకు సంబంధించిన అంతరాష్ట్ర ఇబ్బందులకు చెక్ పడుతుందని చెప్పారు. అలాగే.. వెహికల్ స్క్రాపింగ్ పాలసీ అమలుకు నిర్ణయించామన్నారు. ప్రైవేట్ వాహనాల వాలెంటరీ వెహికల్ స్క్రాపింగ్ పాలసీ ద్వారా వాహనదారులకు సర్టిఫికెట్లు ఇచ్చి.. కొత్తగా వాహనాలు కొనుగోలు చేస్తే లైఫ్ టాక్స్‌లో రాయితీలు ఇస్తామన్నారు. బైక్స్ తుక్కుగా మారిస్తే.. లైఫ్ ట్యాక్స్‌లో కనీసం రూ.వెయ్యి నుంచి రూ.ఆరేడు వేల వరకు, ఫోర్ వీలర్ వాహనాలకు అయితే కనీసం రూ.15 వేలు, గరిష్ఠంగా రూ.50 వేల వరకు డిస్కౌంట్ ప్రతిపాదించినట్లు తెలిసింది. కొత్తగా కొనుగోలు చేసే వెహికల్ విలువ ఆధారంగా ఈ డిస్కౌంట్ మొత్తం ఉంటుందని రవాణాశాఖ అధికారులు తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లోని పాలసీలను అధ్యయనం చేసి.. తెలంగాణలోనూ అమలు చేసేందుకు కొత్తగా జీవో తీసుకొచ్చామని తెలిపారు. ఇక.. వాహన కాలుష్య నియంత్రణ, ఫిట్‌నెస్‌కు సంబంధించి కఠిన చర్యలు తీసుకోబోతున్నట్లు వెల్లడించారు మంత్రి పొన్నం ప్రభాకర్. వాహనాల ఫిట్‌నెస్ టెస్టింగ్ కోసం ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు నిర్మిస్తామన్నారు. ప్రస్తుతం ఆర్టీవో ఆఫీసుల్లో వాహనాల ఫిట్‌నెస్ టెస్టింగ్ సరిగ్గా జరగడం లేదని.. ఇకపై ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్లలో వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు.. తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవింగ్‌పై, డ్రైవింగ్ రూల్స్‌పై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పిస్తామని.. రూల్స్ అతిక్రమిస్తే డ్రైవింగ్ లైసెన్సులు శాశ్వతంగా రద్దు చేస్తామని స్పష్టం చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్.

## మోహినీ అవతారంలో గోవిందుడు..

**తిరుమల భక్తులతో కిటకిట.. సర్వదర్శనానికి 24 గంటలు పైగా..**

**తిరుమల తిరుపతి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన మంగళవారం శ్రీ వేంకటేశ్వర స్వామివారు విశ్వ సుందరి మోహిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో ఈ రోజు కీలక ఘట్టం గరుడ సేవ ఉండనున్నందున తిరుమల కొండ భక్తులతో కిటకిలాడుతోంది. మరోవైపు శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. శ్రీవారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ వకుళమాత రెస్ట్ హౌస్ వరకు ఉంది.**

శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా తన మాయ సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ



నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా తన మాయ సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. రంగురంగుల పట్టు వస్త్రాలు ధరించి, మిరుమిట్లు గొలిపే ఆభరణాలు ధరించి, చక్కగా అలంకరించబడిన పల్లకిపై కూర్చొని.. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. రంగురంగుల పట్టు వస్త్రాలు ధరించి, మిరుమిట్లు గొలిపే ఆభరణాలు ధరించి, చక్కగా అలంకరించబడిన పల్లకిపై కూర్చొని.. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. మోహిని అవతారంలో పక్కనే తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై నాలుగు మాడ వీధుల్లో గజరాజులు ముందు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాల నడుమ భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ దర్శనం ఇచ్చారు శ్రీవారు. మోహిని అవతారంలో పక్కనే తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై నాలుగు మాడ వీధుల్లో గజరాజులు ముందు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాల నడుమ భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ దర్శనం ఇచ్చారు శ్రీవారు. తిరుమల పీఠాధిపతులు, టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు, అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ శ్రీధర్, ఇతర ముఖ్య అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. తిరుమల పీఠాధిపతులు, టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు, అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ శ్రీధర్, ఇతర ముఖ్య అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ రోజు రాత్రి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టం గరుడసేవ ఉండనుంది. సాయత్రం ఆరున్నర గంటలకు ప్రారంభం కానున్న గరుడ వాహన సేవకు మూడున్నర లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తులకు అంకిత భావంతో సేవలు అందించాలని టిటిడి నిర్ణయం తీసుకుంది. ఈ రోజు రాత్రి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టం గరుడసేవ ఉండనుంది. సాయత్రం ఆరున్నర గంటలకు ప్రారంభం కానున్న గరుడ వాహన సేవకు మూడున్నర లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తులకు అంకిత భావంతో సేవలు అందించాలని టిటిడి నిర్ణయం తీసుకుంది. సోమవారం రాత్రి 9 గంటల నుంచే తిరుమల ఘాట్ రోడ్డులో బైక్స్ లకు నో ఎంట్రీ బోర్డ్ పెట్టేశారు. మరోవైపు తిరుమలలో గ్యాలరీల్లో సుమారు 2 లక్షల మంది భక్తులు వాహన సేవను వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సోమవారం రాత్రి 9 గంటల నుంచే తిరుమల ఘాట్ రోడ్డులో బైక్స్ లకు నో ఎంట్రీ బోర్డ్ పెట్టేశారు. మరోవైపు తిరుమలలో గ్యాలరీల్లో సుమారు 2 లక్షల మంది భక్తులు వాహన సేవను వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ఈరోజు ఉదయం 7 నుంచి అర్ధరాత్రి ఒంటిగంట వరకు భక్తులకు అందుబాటులో అన్నదాన సత్రం ఉండనుంది. మరోవైపు తిరుమల కొండకు భక్తులను తరలించేందుకు 3 వేల ట్రిప్పులను ఆర్టీసీ నడుపుతోంది. ఈరోజు ఉదయం 7 నుంచి అర్ధరాత్రి ఒంటిగంట వరకు భక్తులకు అందుబాటులో అన్నదాన సత్రం ఉండనుంది. మరోవైపు తిరుమల కొండకు భక్తులను తరలించేందుకు 3 వేల ట్రిప్పులను ఆర్టీసీ నడుపుతోంది. తిరుమలలోని ప్రధాన కూడళ్లలో 28 భారీ ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేసిన టిటిడి. కొండపై ఎక్కడున్నా భక్తులు గరుడసేవను తిలకించేలా ఏర్పాట్లు చేసింది. పోలీసు, టీటీడీ విజిలెన్స్, అక్టోపస్, బాంబ్ డిస్పోజబుల్ సిబ్బందితో కలిపి 7 వేల తో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 2700 సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. తిరుమలలోని ప్రధాన కూడళ్లలో 28 భారీ ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేసిన టిటిడి. కొండపై ఎక్కడున్నా భక్తులు గరుడసేవను తిలకించేలా ఏర్పాట్లు చేసింది. పోలీసు, టీటీడీ విజిలెన్స్, అక్టోపస్, బాంబ్ డిస్పోజబుల్ సిబ్బందితో కలిపి 7 వేల తో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 2700 సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాల్లో దొంగలను ఆట కట్టించేందుకు సాంకేతికత ను వినియోగిస్తోంది టిటిడి. చిన్నారులు, వృద్ధులు, మానసిక వికలాంగులు తప్పిపోతే గుర్తించేందుకు 10 చోట్ల జియో ట్యాగింగ్ ను కూడా ఏర్పాటు చేసింది టీటీడీ. భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాల్లో దొంగలను ఆట కట్టించేందుకు సాంకేతికత ను వినియోగిస్తోంది టిటిడి. చిన్నారులు, వృద్ధులు, మానసిక వికలాంగులు తప్పిపోతే గుర్తించేందుకు 10 చోట్ల జియో ట్యాగింగ్ ను కూడా ఏర్పాటు చేసింది టీటీడీ.

### పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన
## ఉచిత గర్భకోశ వైద్య శిభిరం కార్యక్రమం

**చాగల్లు అక్టోబర్ 08 సూర్య న్యూస్ :** మండలం లో చాగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం ప్రభుత్వం పశువుల రంగం ఉత్పాదకత మరియు లాభదాయకతను



పెంపొందించే లక్ష్యంతో ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుంది పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గర్భకోశ వైద్య శిభిరం కార్యక్రమంలో పశువులలో గర్భ కోశ వ్యాధుల నివారణ కోసం ఫెటిలిటీ క్యాంపు ఏర్పాటు మరియు ఉచితంగా దాన ఏర్పాటు చేసే కార్యక్రమంలో ముఖ్య అధ్యక్షులు, కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మరియు చాగల్లు మండలం అధ్యక్షులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి , ఆళ్ళహరిబాబు , కేత సాయిబు వెటర్నరీ డాక్టర్స్, పాడి రైతులు, తెలుగుదేశం పార్టీ, జనసేన,బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## ఐఓసీ డిపో లో ఆరోగ్య క్యాంప్ కార్యక్రమం

**గుంతకల్లు అక్టోబర్ 08 సూర్య న్యూస్ :** గుంతకల్లు మండలం నక్కన దొడ్డి దగ్గర ఉన్న ఐఓసీ డిపో లో ఆరోగ్య క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు.కే.నవీన్ కుమార్ చీఫ్



మేనేజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.హెచ్ఐవి,ఎయిడ్స్ , బిపి,షుగర్, హెపటైటిస్ టెస్ట్ లు ట్యాంకర్ డ్రైవర్ల కు మరియు క్లీనర్లకు అనేక ఆరోగ్యంపరంగా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది.పలు ఔషధాలు బిపి, షుగర్, శరీర నొప్పులు, సెఫిక్సైమ్, అజిత్రోమైసిన్, యాంటీబయాటిక్, పారాసెటమాల్ మాత్రలు మరియు సాధారణ ఔషధ మందులు ట్యాంకర్ డ్రైవర్లకు,క్లీనర్లకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఐఓసి మేనేజర్ రాజేంద్ర,జి.ఏ.నజీర్, లైసెనర్ విష్ణు చరణ్,ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు ఎస్.కళ్యాణ్ చక్రవర్తి,డా.బెన్సజీవ్, ల్యాబ్ టెక్నీషియన్ షేక్షావలి మరియు నర్సులు ఎం.నజుమున్నీసా(ఏఎన్ఎం), (హెచ్ఐవి కౌన్సెలర్) పీరా,నాయక్ (ఎస్ టి ఐ కౌన్సెలర్) ఎస్.నూర్జహాన్(ప్రాజెక్ట్ డైరెక్టర్, పీఎంఎస్ బి.రమేష్ (ప్రోగ్రామ్ మేనేజర్, ఐఓసీ ఎంప్లాయ్ లోకల్ సెక్రటరీ ఖలీల్ భాష, దినేష్, ఐఓసి మాజీ సైనికులు మరియు ఐఓసీ కార్మికులు డ్రైవర్ క్లీనర్ అసోసియేషన్ నాయకులు రామాంజనేయులు, షేక్షావలి,హనుమేష్, సాదిక్, మరియు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

### పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన
## మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

**మిర్యాలగూడ అక్టోబర్ 08 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పరిధిలోని ఆగమోత్కూర్ గ్రామానికి చెందిన రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షులు మిరియాల



మధుసూదన్ తల్లి వజ్రమ్మ (95) మృతి చెందారు. వృద్ధాప్యం కారణంగా ఆమె మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వజ్రమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళి అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.భాస్కర్ రావు వెంట మాజీ జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎండీ మోసిన్ అలీ,మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, జెర్రిపోతుల రాములు గౌడ్, ఇంద్రా రెడ్డి,కోటిరెడ్డి,నరేందర్ రెడ్డి,వెంకటాచారి, మారుతి వెంకటరెడ్డి,నాగరాజు, తదితరులు ఉన్నారు.

### పెనుగంచిప్రోలులో మంచినీటి సరఫరాకు
## శాశ్వత పరిష్కారం

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**



**జగ్గయ్యపేట అక్టోబర్08సూర్య న్యూస్** ఇటీవల వచ్చిన వరదల కారణంగా పెనుగంచిప్రోలు మంచినీటి పైపులైను దెబ్బతిన్నది. దాని మరమ్మత్తు పనులను మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక నాయకులు మరియు అధికారులతో కలిసిపరిశీలించారు. సాధ్యమైనంత తొందరగా మరమ్మత్తు పనులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ మరియు పోస్టర్ ఫ్రీ సిటీగా జగ్గయ్యపేట

**మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర**

**జగ్గయ్యపేట అక్టోబర్ 08 సూర్యన్యూస్** పట్టణం యొక్క పరిశుభ్రత మరియు సౌందర్యాన్ని కాపాడే ప్రయత్నంలో అన్ని అనధికార ఫ్లెక్స్ బోర్డులు మరియు పోస్టర్లు తొలగింపునకు



శ్రీకారం చుట్టామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ఈనెల 13వ తారీకు లోపు మున్సిపల్ పరిధిలో ఏదైనా అనధికార ఫ్లెక్స్ బోర్డులు, బ్యానర్లు లేదా హోర్డింగ్‌లను స్వచ్ఛందంగా తొలగించాలని, ఏర్పాటు చేసిన వారు తొలగించనిచో 14వ తేదీ నుండి వాటిని తొలగించడానికి మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.ఈ డిజిటల్ యుగంలో, సోషల్ మీడియా అనేది ప్రచారానికి అత్యంత ప్రభావవంతమైన మరియు విస్తృతంగా ఉపయోగించే వేదిక. ప్రతి ఒక్కరూ తమ ప్రచార కార్యకలాపాలను ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లకు మార్చాలని,మున్సిపల్ పరిధిలో గోడలపై ఎలాంటి బ్యానర్లు, పోస్టర్లు అతికించరాదని అన్నారు.మున్సిపల్ మినిస్టర్ నారాయణ ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తం కూడా పోస్టర్ ఫ్రీగా ఉండాలని, మంచి ఉద్దేశంతో ఇలా చేస్తున్నామని ఏ రాజకీయ పార్టీ వారైనా సరే ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే 48 గంటల్లో వారికి వారే తొలగించాలని అన్నారు.వ్యాపార సముదాయాల వారు కూడా పోస్టర్లు సోషల్ మీడియా వరకే పరిమితం చేయాలని పిలుపునిచ్చారు.జగ్గయ్యపేట భవిష్యత్తుకు మేలు చేసే ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు మరియు సంస్థలు సహకరించవలసిందిగా కోరుతున్నామని చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చగా, దృశ్యమానంగా ఉంచేందుకు కలిసి పనిచేద్దాం అని పిలుపునిచ్చారు.

# శిశువు ప్రాణాలు రక్షించడంలో మీ కోసం మేమున్నాం టీం చేయూత

### పేద వారి కష్టాల్ని తీరుస్తోన్న దాతలకు కృతజ్ఞతలు : నీలి ప్రకాష్

**చర్ల అక్టోబర్ 08 సూర్య న్యూస్ :** నిస్సహాయ స్థితిలో... ప్రాణాపాయ పరిస్థితుల్లో...ఎవరికైనా ఠక్కున గుర్తుకొచ్చేది "మీ కోసం మేమున్నాం" టీమ్ అని చెప్పడంలో అతిశయోక్తి కాదేమో మరీ. మరొకసారి వీరి దాతృత్వం ఓ శిశువు ప్రాణాలను నిలబెట్టడంలో తోడ్పడిందని చెప్పవచ్చు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం చర్ల మండల పరిధిలోని విజయ కాలనీకి చెందిన పసల నాగయ్య - నాగమణిల కొడుకైన పసల నవీన్ (ట్రాక్టర్ డ్రైవర్) - భాను భవానిలకు పుట్టిన శిశువు. పురిట్లోనే ఉమ్మ నీరు మింగడం వల్ల ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ సోకి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిపోయాడు. దీంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. ప్రస్తుతం ఐసీయూలో ఇంక్యుబేటర్ ద్వారా అక్సిజన్ తో చికిత్స పొందుతూ నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఇప్పటి వరకు తనకు ఉన్న కొద్ది



జాగా అమ్మి రూ.4లక్షల వరకు ఖర్చయ్యాయి. ప్రతీ రోజూ ఆసుపత్రి ఖర్చులతో పాటు రూ.4వేల నుంచి రూ.5వేలు వరకు మందులకు అవుతోంది. ఫలితంగా ఆర్థిక పరంగా చితికిపోయారు.ఈ నేపథ్యంలో సాయం కోసం మీకోసం మేమున్నాం టీంను ఆశ్రయించమని కొందరు సలహా ఇచ్చారు. దీంతో వారు ఫండ్ రైజింగ్ పోస్టును సోషల్ మీడియా ద్వారా పెట్టి సేకరించిన రూ.20వేలను ఇర్ప అనసూయ టీచర్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్ట కాలంలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకొనే క్రమంలో మీ కోసం మేమున్నాం టీంకు సహకరిస్తోన్న దాతలకు చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా ముందుకొచ్చి పేదవారి కష్టాల్లో భాగస్వాములవ్వాలని ఈ సందర్భంగా సందేశమిచ్చారు.ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభు దాస్, సరెం సమ్మయ్య, దొడ్డి సూరిబాబు, కొల్లపూడి సందీప్, బూహ్యావరపు ప్రతాప్, రామ్మోహన్, పున్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ని కలిసిన
## మండల టీడీపీ నాయకులు

**పామిడి అక్టోబర్ 08 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజక వర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంని ఆయన స్వగృహం ఆలూరు పట్టణం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి పామిడి మండలసమస్యల గురించి చర్చించిన పామిడి మండల టిడిపి ముఖ్య నాయకులు గతంలో తెలుగుదేశం పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలను పని చేసిన మాకు గుర్తింపు ఉండేది కాదు చాలా గ్రామాలలో పార్టీ కోసం ఈ గెలుపు కోసం పనిచేసిన వారికి న్యాయం జరిగిందని చాలామంది సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నాయక్, వడ్డే ఆనంద్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్,దేవదాసు, పల్లె శ్రీనివాసులు, వడ్డే సుదర్శన్ బాబు,ఓబుళయ్య,తిప్పారెడ్డి, నారాయణ స్వామి,కిట్టయ్య,తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళాకు విశేష స్పందన

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 08 సూర్య న్యూస్:** నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించటం జరిగింది.ఈ జాబ్ మేళా నందు క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్,సన్ కిసాన్ అగ్రి అండ్ కో, నవ భారత ఫర్టిలైజర్స్ మరియు ఇతర కంపెనీల ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 95 మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు. వీరిలో 35 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలూరు ప్రిన్సిపల్ వి. రమాదేవి , జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఎల్ ఆనంద్ రాజ్ కుమార్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వీరేష్, ప్లేస్మెంట్ ఎక్జిక్యూటివ్ సాయి తేజ,నాన్ టెక్నికల్ ఆఫీసర్ వి. శ్రీనివాసులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది, నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## వరద బాధితులకు చిన్నారుల సాయం




**జగ్గయ్యపేట అక్టోబర్ 08 సూర్యన్యూస్** ఇటీవల వచ్చిన వరదల కారణంగా మండలంలోని బూదవాడ గ్రామంలో చాలామంది నష్టపోయారు.జగ్గయ్యపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల చిన్నారులు పది రూపాయల నుండి వంద రూపాయల వరకు సహాయం చేసి సేకరించిన విరాళాలు,మండలంలోని ప్రధానోపాధ్యాయులు సహకరించి వచ్చిన విరాళాలను ఎంఈఓ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఒకచోటకు తెప్పించారు.వచ్చిన 34 వేల రూపాయలకు సరిపడా బియ్యం కొనుగోలు చేసి బాధితులైన 24 కుటుంబాలను పిలిపించి మంగళవారం వారికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివరాం నాయక్, సుబ్రహ్మణ్యం, నేలవల్లి రమేష్ బాబు, నంద్రు పుల్లయ్య, సుధాకర్ ,సీఆర్పీ వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగాలకు...
## దరఖాస్తు చేసుకోండి


**మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి**

**నందవరం అక్టోబర్ 08 సూర్య న్యూస్** మండల కేంద్రమైన నందవరం కస్తూరిబా గాంధీ గురుకుల విద్యా నిలయము నందు అవుట్ సోర్సింగ్ విధానంలో 4 నాన్ టీచింగ్ ఉద్యోగాలకు అర్హులైన మహిళ లు దరఖాస్తు చేసుకోవచ్చని మండల విద్యాధికారి సుదర్శన్ రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపల్ ఆర్ శైలజ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. నందవరం కస్తూర్బా పాఠశాలలో హెడ్ కుక్ , స్కావెంజర్ , స్వీపర్ మరియు డే అండ్ నైట్ వాచ్ మెన్ పోస్టులలో ఒక్కొక్కటి ఖాళీగా ఉన్నాయని, హెడ్ కుక్, స్కావెంజర్, స్వీపర్ పోస్టులకు ఎటువంటి విద్యార్హతలు లేకున్నప్పటికిని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కానీ డే అండ్ నైట్ వాచ్ మెన్ కు మాత్రం కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణత ఉండాలన్నారు. పైన తెలిపిన ఉద్యోగాలన్నిటికీ మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. 01-07-2024 నాటికి ఓసి మహిళలైతే 42 సంవత్సరాలు మించరాదని, ఎస్సీ ,ఎస్టీ, బీసీలకు 47 సంవత్సరములు లోపు ఉండాలన్నారు. అర్హులైన మహిళలు ఈనెల ఏడో తేదీ నుండి 15వ తేదీ లోపల సంబంధిత ప్రింటెడ్ దరఖాస్తును తీసుకొని, దరఖాస్తు తో పాటు విద్యా అర్హతల సర్టిఫికెట్స్ మరియు రేషన్ కార్డు ,ఆధార్ కార్డు, కులం, ఆదాయం ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను జతపరచి నందవరం మండల విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 15 లోపల సమర్పించాలన్నారు. వివరాలకు మండల విద్యాధికారి కార్యాలయమును సంప్రదించాలన్నారు.



### మహాలక్ష్మి అవతారాన్ని దర్శించుకున్న
## డీజీపీ ద్వారక తిరుమలరావు

**విజయవాడ అక్టోబర్0 8 సూర్య న్యూస్ :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ మంగళవారం మహాలక్ష్మి రూపంలో భక్తులకు



దర్శనంఇచ్చారు.డీజీపీ ద్వారకాతిరుమల రావు సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్ర పటం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య భక్తులకు సులభతర దర్శనమే లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తుందని వివరించారు.విఐపి దర్శనాల కోసం వస్తున్న భక్తులు వారికి కేటాయించిన సమయంలోనే దర్శనం చేసుకోవాలని సూచించారు.మూల నక్షత్రం సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతుందని, అటువంటి సందర్భాలలో పోలీసులు సహనంతో బాధ్యత నిర్వహించాలని ఆదేశించారు.మూలా నక్షత్రం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ సమయోచితంగా వ్యవహరించాలన్నారు.

# మద్యం లాటరీ అప్లికేషన్ స్వీకరణ

### రాష్ట్ర సరిహద్దు కావడంతో పెరుగుతున్న మద్యం లాటరీ షాపుల అప్లికేషన్లు

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 08 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా నియోజకవర్గంలో జగ్గయ్యపేట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలో జగ్గయ్యపేట పట్టణంలో నాలుగు షాపులు జగ్గయ్యపేట మండలం రూరల్ పరిధిలో నాలుగు షాపులు మరియు వత్సవాయి మండల పరిధిలో రెండు షాపులు వెరసి పది కొత్త మద్యం పాలసీ ద్వారా షాపులకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం జరిగింది.ది:09 వ తేదీ బుధవారంతో లాటరీ ద్వారా మద్యం షాపులు కేటాయింపుకు అప్లికేషన్ గడువు దగ్గర పడుతుండటంతో సుమారు 225 అప్లికేషన్ లు కార్యాలయానికి అందగా ఇంకా మొత్తం 25 అప్లికేషన్ ను నేటి వరకు అందుతున్నట్లు సమాచారం బుధవారం సాయంత్రం 5 గంటల లోపు అప్లికేషన్ గడువు ముగుస్తుండటం చివరి రోజు కావడంతో మద్యం షాపుల కేటాయింపు లాటరీ పరీక్షలలో పాల్గొన్నే ఆశావాదులు మరింత పెరిగి సుమారు రెట్టింపు అయ్యే అవకాశం లేకపోలేదని తెలుస్తుంది.దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ ఆర్థిక విధానమేనని భావించవచ్చు.దీనితో పాటు జగ్గయ్యపేట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ పరిధి రాష్ట్ర సరిహద్దు కావడమే ప్రధాన కారమణమైతే ఎక్కువ శాతం తెలంగాణ ప్రాంత



వాసులే షాపులు దక్కించుకోవడంలో మక్కువ చూపుతున్నారని చెప్పుకోవచ్చు.దీనితో జగ్గయ్యపేట ప్రాంతం సర్కిల్ పరిధిలో ప్రభుత్వ ఖజానాకు ఆదాయం చేకూర్చడంలో రాష్ట్రంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం దక్కించుకునే పరిస్థితులుండే అవకాశం ఉంది 11 వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకి లాటరీ తీసే ఏరియా అడ్రసు ఇబ్రహీంపట్నంలో గల స్వర్ణా కన్వేషన్ గా మారిందని లాటరీలో పాల్గొన్నే వారు గమనించాలని సిఐ బి గురవయ్య తెలియజేశారు.మద్యం షాపులు కేటాయింపు లక్కీ డ్రా లో అప్లికేషన్ దారులు కొందరు మాట్లాడుతూ జిల్లాలో అన్ని షాపుల అప్లికేషన్ల స్వీకరణ జిల్లా కేంద్రంలో ఒక్కచోట మాత్రమే ఉంటే మరిని అప్లికేషన్లను వేసే అవకాశం ఉంటుందని సర్కిల్ పరిధిలో అప్లికేషన్ స్వీకరణ వల్ల ప్రయాణం దూరం వల్ల ప్రాయాస పెరుగుతుందని అన్నారు మండల కేంద్రంలో ఏ ఊరు లో షాపు పెట్టాలో ముందే సూచించి ఉంటే బాగుంటుందని వారు తెలియజేశారు.లాటరీ లో పాల్గొనే వారికి 6 సంఖ్య,9 సంఖ్యలో వ్యత్యాసం ఉండేలా చూడాలని తెలియజేశారు.ముందుగానే డిడిల విషయంలో ఇతర రాష్ట్రాల డిడి లను అనుమతించే విషయాన్ని ప్రచారం చేసి ఉంటే బాగుండేదని వారు సూచించారు. 11 లాటరీ మరుసటి రోజే మద్యం షాపులను కేటాయిస్తున్నామని చెప్పడంతో లాటరీ లో విజయం సాధించిన వారు కేటాయించిన ఏరియాలో షాపు అద్దెకు తీసుకోవాల్సి ఉంటుందని దీనితో కొంత ఇబ్బందులు ఉంటాయని లాటరీలో పాటల్లో పాల్గొనే వారు ఆవేదన వ్యక్తం చేశారు.

సూర్య
బుధవారం 09 అక్టోబర్, 2024

# నా ప్రాణాలు పోయినా పరవాలేదు..!

**దేశంలో ఉండే ఏ ఒక్క మహిళకు ఇలాంటి సంఘటనలు జరగకూడదు**

**క్షీణించిన గోవిందమ్మ ఆరోగ్యం**

**హింసించిన అసలైన నిందితులను ఎఫ్ ఐఆర్ లో యాడ్ చేయాలి**

**హాలహర్వి అక్టోబర్ 08 సూర్య న్యూస్** నా ప్రాణాలు పోయినా పరవాలేదని దేశంలో ఉండే ఏ ఒక్క మహిళకు ఇలాంటి అవమానియా సంఘటనలు సంఘటనలు జరగకూడదుని ఆ వేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఏడవ రోజు దీక్షలో గోవిందమ్మను పరామర్శించి సంఘీభావం తెలిపి ఈనెల 10వ తేదీ వెయ్యి మందితో సంఘీభావ ర్యాలీ ఉంటుందని తెలిపారు.పలు సంఘాల,రాజకీయ నాయకులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గోవిందమ్మ ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు నీరు,ఆహారం ఏమి తీసుకోకుండా దీక్ష చేస్తుందన్నారు.ఆమెను అమానవీయంగా హింసించిన అసలైన నిందితులను ఎఫ్ ఐ ఆర్ లో యాడ్ చేసి రిమాండ్ తరలించి సెక్షన్స్ ఆల్టర్ చేసేంతవరకు దీక్ష విరమించుకోనని ఈ దీక్షలో నా ప్రాణాలు పోయినా పరవాలేదు ఇంకోసారి ఇటువంటి ఘటన దేశంలో ఉండే ఏ ఒక్క మహిళకు జరగకూడదని ఆమె మాతో చెబుతూ ఆవేదన వ్యక్తం చేసింది.ఆమెకు మద్దతుగా ఈనెల 10వ తేదీ అనగా గురువారం రోజున వెయ్యి మందితో సంఘీభావ ర్యాలీ చేపడుతున్నామని అందుకు రాష్ట్రంలో ఉండే అన్ని దళిత సంఘాలు, ఉద్యోగ సంఘాలు,విద్యార్థి సంఘాలు,మానవ హక్కుల సంఘాలు వామపక్ష సంఘ పార్టీలు, మానవతావాదులు అందరూ మద్దతుగా రావాలని పిలుపునిచ్చారు.సంఘీభావ అనంతరం టౌన్ సిఐ సుదర్శన్ రెడ్డికి జరగబోయే శాంతియుత ర్యాలికి రిప్రెజెంటేషన్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘ నాయకులు,రాజకీయ నాయకులు లిమంచాల లక్ష్మీనారాయణ,రామతీర్థం అమరేష్, రంగయ్య, మాల నరసన్న,నరసప్ప, గడ్డం నాగేంద్ర, కదిరికోట బతుకమ్మ పందికొన ఈరన్న,గడ్డం ఉసేని, సుమాల చార్లెస్,చిలకలదోన రంగన్న అలియాస్ నేపాల్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.




**బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయం దేవాదాయ శాఖ అధికారి**

# వెంటనే విధుల నుంచి తొలగించాలి


**నంది రెడ్డి సాయి రెడ్డి**

**కర్నూలు అక్టోబర్ 08సూర్య న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయం, కాల్వ బుగ్గ , జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోటి 20 లక్షలకు పైగా అవినీతి చేసినట్టుగా ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియాలో రావడం చాలా బాధాకరం అని నంది రెడ్డి సాయి రెడ్డి అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకవేళ ఆ యొక్క అవినీతి జరిగింది,వాస్తవమే అయితే కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ క్రిమినల్ కేసుల్ని పెట్టి చట్టపరంగా తగిన విధంగా శిక్షించాలని కోరుతున్నాం,అంతేకాకుండా సొమ్మునంత కూడా రికవరీ చేసి సదరు దేవస్థానానికి అప్పుజెప్పాల్సిందిగా కోరుతున్నాం. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విశ్వ హిందూ పరిషత్ కోరుతున్నది ఒకటే దేవస్థానాల్లో అవినీతి మయమైన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను తొలగించి వారి స్థానంలో కొత్తవారిని వేసేలాగా ప్రయత్నం చేయాలి.బినామీ పేర్లతో నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న అన్యమతస్తులను తక్షణమే ఖాళీ చేయించాలి,ఉదాహరణకు మద్దిలేటి నరసింహస్వామి క్షేత్రంలో పూల విక్రయదారుడు మరియు నందవరం క్షేత్రంలో కూల్ డ్రింక్స్ విక్రయదారులు యాగంటి క్షేత్రంలో బొమ్మలు తదితర వస్తువులు అన్యమతస్తుల అమ్ముతున్నట్టుగా మనకు సమాచారం ఉంది. ఈ విషయాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన తీసుకొని వారిని ఖాళీ చేయించాలి అప్పుడైతేనే ఈ ప్రభుత్వం హిందూ మనోభావాలు అనుగుణంగా ఉందని మేము భావిస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమ కార్యచరణకు సిద్ధమవుతాం అని తెలిపారు,అంతేకాకుండా రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో ఇలాంటి అవినీతి అధికారులను గుర్తించేందుకు ప్రత్యేకమైన నిఘా విభాగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.



# మహాలక్ష్మి అలంకరణ లో దుర్గా మాత

**మంత్రాలయం అక్టోబర్08 సూర్య న్యూస్** మంత్రాలయం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కొలువు తీరిన దుర్గా మాత అమ్మవారు 6వ రోజు మహా లక్ష్మీ అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. 4 లక్షలు విలువ చేసే 10, 20, 100, 200 నోట్లతో అమ్మవారి కి అలంకరణ చేశారు.పురోహితుడు గౌతం స్వామి ఆధ్వర్యంలో మంత్రాలయం కి చెందిన రంగనాథ్ దంపతులు అమ్మ వారి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వెంకటేష్ శెట్టి తో పాటు ఆర్యవైశ్య సోదరులు, మహిళలు పాల్గొన్నారు.



**స్వామిఅమ్మవార్లను దర్శించుకున్న**

# హీరో గోపిచంద్

**శ్రీశైలం(దేవస్థానం) అక్టోబర్ 08 సూర్య న్యూస్** శ్రీశైలం శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి అమ్మ వారిని తెలుగు సినీనటుడు హీరో గోపిచంద్ మంగళవారం దర్శించు కున్నారు. దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న హీరో గోపిచంద్ కు ఆలయ మర్యాదలను సరించి ఆలయ అర్చకులు,ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామి అమ్మవారిని దర్శించుకుని మల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో తెలుగు సినీనటుడు హీరో గోపిచంద్ కు ఆలయ అర్చకులు,వేదపండితులు వేద ఆశీర్వచనం చెయ్యగా ఆలయ అధికారులు శ్రీస్వామి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆగమ పాఠశాలలో వేద విద్య నేర్చుకునే విద్యార్థులకు పంచలు పంపిణీ చేశారు.





# ఆశావర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలి : సిఐటియు

**నందవరం అక్టోబర్ 08 సూర్య న్యూస్** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలని సిఐటియు తాలూకా కార్యదర్శి రాముడు, ఆశ వర్కర్లు అన్నారు. నందవరం ప్రభుత్వ ఆసుపత్రినందు ఆశవర్కర్లునిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వైద్య అధికారిని శ్రీలేఖకు వినతి పత్రాన్ని సమర్పించారు.అదేవిధంగా హాలహర్వి గ్రామంలో ఆశవర్కర్ల యూనియన్ సిఐటియు నిరసన చేపట్టి వైద్య అధికారులు డాక్టర్ పరిమిళ, డాక్టర్ విజయభారతులకు వినతి పత్రాన్ని సమర్పించారు.నందవరం ఆశ వర్కర్లు,సిఐటియు తాలూక కార్యదర్శి రాముడు ఈ సందర్భంగా మాట్లాడుతూ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్లను శ్రమ దోపిడి చేస్తున్నాయని అన్నారు.ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలి,పని భారం తగ్గించాలి. మెడికల్ ఆఫీసర్లు టార్గెట్ పనుల విధానాన్ని రద్దు చేయాలని కోరారు.ఆశ వర్కర్ల రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకి పెంచాలి.వారసత్వ హక్కు కల్పించాలి.ఆశ వర్కర్లు మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. రాత్రి వేళలో హాస్పటల్ నందు రూములు కేటాయించాలి.ఆశ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలి.ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్న జీవోల ను అమలు చేయాలి.తదితర ఆశ వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో రామేశ్వరి,చిట్టెమ్మ, నాగవేణి, భూలక్ష్మి, లలిత, పరిమళ, సజత, రోజా, ధనలక్ష్మి, శిరీష, పుష్ప తదితరులు పాల్గొన్నారు.




**ప్రకృతి వ్యవసాయ పద్ధతులుపై**

# విస్తృత ప్రచారం

**పార్వతీపురం మన్యం అక్టోబర్ 08 సూర్య న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం మండలం, లచ్చిరాజుపేట గ్రామంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.షణ్ముఖరాజ్ ఆధ్వర్యంలో 365 రోజులు ఆదాయం వచ్చే విధంగా ఏటీఎం మోడల్ లో వేయడం జరిగింది. అదేవిధంగా డోకిశీల గ్రామంలో సామూహికంగా తూటికాడ కషాయం తయారు చేయడం జరిగింది.ఈ సందర్భంగా షణ్ముఖరాజు మాట్లాడుతూ ..ఏటీఎం మోడల్ లో నిత్యం 365 రోజులు కూడా ఆదాయం వచ్చేలా పలు రకాల పంటలు వేసుకోవాలని అన్నారు. రైతులందరు ఏటీఎం మోడల్స్ వేసుకుని ఆదాయం పొందవచ్చన్నారు. ప్రస్తుతం వరి పంటలో సుడిదోమ ఎక్కువగా ఉన్నందున తుటికాడ కషాయం తయారు చేసి, పిచికారీ చేస్తే మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు.కావున దోమపోటు నివారణకు తుటికాడ కషాయం చేసుకోవాలన్నారు. రైతులందరికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులుపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ వై.తిరుపతి రావు యూనిట్ ఇన్చార్జిలు మరడాన శ్రీరాములు,కర్రి సౌజన్య, ఐసీఆర్పీలు అంబటి శ్రీనివాసరావు,గార సత్యవతి, రెడ్డి తిరుపతిరావు, బంకపల్లి వెంకటరమణ, ఉర్లక ప్రశాంత్, శకుంతల, కర్రీ సూర్యనారాయణ, రైతులు పాల్గొనడం జరిగింది.



**పొలం పిలుస్తుంది కార్యక్రమం**

# రైతులకు ఎంతో ఉపయోగం

**గుంతకల్లు అక్టోబర్ 08 సూర్య న్యూస్ :** గుంతకల్లు మండలములోని తిమ్మనచెర్ల మరియు కసాపురం గ్రామముల నందు పొలం పిలుస్తుంది కార్యక్రమము నిర్వహించడం జరిగినది.ఇందులో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ నూతన వ్యవసాయ పద్ధతులు , వివిధ పంటలలో ఎరువుల యాజమాన్య పద్ధతులు , పంట సాగులో తీసుకోవాల్సిన మెలుకువలు , ప్రకృతి వ్యవసాయం ,ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు తెలియచేస్తూ తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి ,ఎక్కువ నికర ఆదాయం వచ్చేలా వ్యవసాయం చేసుకోవాలని రైతులకు తెలియచేశారు. అలానే మట్టి పరీక్షల యొక్క ఆవశ్యకత మరియు మట్టి నమూనాల ఆధారంగా ఎరువుల వాడకం గురించి తెలియచేశారు.పురుగు మందుల పిచికారీలో భాగంగా డ్రోన్ పిచికారి చేసే విదానము, పని చేసే విధానం, ప్రస్తుత వ్యవసాయంలో డ్రోన్ యొక్క ఆవశ్యకత గురించి, పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు ఈ కే వై సీ చేయించుకోవాలని తెలియచేశారు. అనంతరము రైతులకు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ , తహసీల్దార్ ఎస్.రమాదేవి మరియు మండల వ్యవసాయ అధికారిణి స్వాతి చేతుల మీద మట్టి నమూనా పత్రములు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమములో వ్యవసాయ శాఖ సిబ్బంది నాగరాజు, రాజ్యలక్ష్మి మరియు గ్రామ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# సంతాన లక్ష్మి అలంకారం లో మంచాలమ్మ

**మంత్రాలయం అక్టోబర్ 08 సూర్య న్యూస్** మండల కేంద్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఉన్న గ్రామ దేవత మంచాలమ్మ ను సంతాన లక్ష్మి అలంకారం లో మంగళవారం దర్శనమిచ్చారు.దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల లో భాగంగా ఆరవ రోజు గ్రామ దేవత మంచాలమ్మ కు వేద మంత్రాలు పటిస్తు నది జలాల తో అభిషేకం నిర్వహించి కుంకుమ అర్చన నిర్వహించారు. గ్రామ దేవత మంచాలమ్మ ను , వివిధ రకాల పుష్పాలతో తో సుందరంగా అలంకరించి మంగళారతి నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ముందుగా మంచాలమ్మ ను దర్శించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి కిమొక్కులు చెల్లించుకున్నారు.



**ఇంటర్మీడియట్ జోన్ ఫోర్ ఆర్ జె డి రవి పై**

# చర్యలు తీసుకోవాలి

**విధుల నుండి తొలగించాలి:విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి**

**కడప అక్టోబర్ 08 సూర్య న్యూస్** రాయలసీమ జిల్లాల ఇంటర్మీడియట్ ప్రాంతీయ సంయుక్త కళాశాలల అధికారిగా కొనసాగుతున్న రవి ని వెంటనే విధుల నుండి తొలగించాలని మ్యూచువల్ బదిలీలలో టైపిస్టు జూనియర్ అసిస్టెంట్ నుండి కాంట్రాక్ట్ లెక్చరర్ల వరకు ఎయిడెడ్ లెక్చరర్ కలుపుకొని వారి నుండి వారి బదిలీల కోసం రాయలసీమ వ్యాప్తంగా 1, నుండి రెండు లక్షల వరకు వారు కోరుకున్న చోటుకు మ్యూచువల్ ప్రకారము బదిలీలు చేసి అవినీతికి పాల్పడడం జరిగింది రాయలసీమ వ్యాప్తంగా ఎంతోమంది లెక్చరర్లు ఆయన డిమాండ్ ను తట్టుకోలేక విద్యార్థి సంఘాలుగా మమ్మల్ని ఆశ్రయించడం జరిగినది ఈయన గతంలో కడప జిల్లా ఆర్ఐవో గా కొనసాగుతున్నప్పుడు అనేక కారణాలతో ఆయనను ఆర్ఐవో పదవి నుండి తొలగించడం జరిగినది అలాగే ఆయన చిన్న కుల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ఇతరులను భయభ్రాంతులకు గురి చేస్తూ నేను చెప్పినదే వినాలి అనే ధోరణితో వ్యవహరించడం జరిగినది ముఖ్యంగా ప్రభుత్వ ఎయిడెడ్ లెక్చరర్ల బదిలీల విషయంలో కర్నూల్ నుండి నంద్యాల నుండి అనంతపురం నుండి సత్యసాయి జిల్లా నుండి తిరుపతి జిల్లా నుండి చిత్తూరు జిల్లా నుండి కడప జిల్లా అన్నమయ్య జిల్లా వరకు ప్రతి కాంట్రాక్టు ప్రభుత్వ ఎయిడెడ్ లెక్చరర్లతో 50 వేల నుండి లక్ష రెండు లక్షల రూపాయలను అక్రమ మార్గంలో బదిలీల కొరకు రాబట్టడం జరిగినది.జిల్లాల ఆర్ఐవోలు తమ ప్రతిభ కనబరచడం జరిగినది ఈ విధంగా లెక్చరులను ఇబ్బందులకు గురిచేసిన అవినీతి అక్రమాలకు తెరలేపిన ఆర్జెడి రవి పై చర్యలు తీసుకొని ఏసీబీ వారితో సిబిసిఐడి వారితో విచారణ జరిపించాలని ఆయనను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని గతంలో కూడా కడప జిల్లాలో ఆర్ఐవో పని చేస్తున్నప్పుడు ఆయనపై అలిగేషన్సు చాలా ఎక్కువగా ఉన్నాయని వాటన్నిటిపై ఒక ఎంక్వయిరీ కమిటీ వేయాలని ప్రగతిశీలవిద్యార్థి ,యువజన సమాఖ్య సంఘంగా ఈ ప్రభుత్వాన్ని కోరతా ఉన్నారు.అలాగే రేపు విజయవాడలోని ఇంటర్మీడియట్ రాష్ట్ర కార్యాలయం నందు ఈ అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలని తక్షణమే ప్రభుత్వం సరెండర్ చేసుకోవాలని లెక్చరర్ హోదాను కృడా తొలగించాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చలో విజయవాడ పిలుపునివ్వడం జరుగుతా ఉంది అక్కడ రాష్ట్ర ఎడ్యుకేషనల్ మంత్రి నారా లోకేష్ బాబు ని కలిసి ఇనప చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ కమిషనర్ కృతి శుక్లా ని కలిసి పై అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతాం తక్షణమే ఇలాంటి అధికారిపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వాన్ని కోరుతాను లేనిపక్షంలో రాయలసీమ వ్యాప్తంగా విద్యార్థి యువజన ఉద్యమాన్ని చేపడతామని ఈ సందర్భంగా పిఎస్ఓఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి ఓ ప్రకటనలో తెలిపారు.



# ఘనంగా 50వ జన్మదిన వేడుకలు


**బుక్కరాయసముద్రం అక్టోబర్ 08 సూర్య న్యూస్.** మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణ నందు వైసిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మడకశిర చంద్రమోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి పంచాయతీ కార్మికులకు బిర్యానీ పంపించేశారు ఈ సందర్భంగా వారి అభిమానులు మాట్లాడుతూ మా అన్న రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయు ఆరోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏ పార్వతి, వాల్మీకి కడ్డీ వెంకటేష్, వడ్డే రామాంజనేయులు, వార్డ్ మెంబర్ గాంధీనగర్, ప్రసాద్, రుద్రప్ప, పంచాయతీ కార్మికులు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# మాకు తెలియకుండా పని చేస్తే ఎలా..?

**కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న సీనియర్ నాయకులు..?**

**పామిడి అక్టోబర్ 08 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండల పరిధిలో ఉన్నటువంటి కొంతమంది కార్యకర్తలు గుమ్మనూ రు జయరం గెలుపే ధ్యేయంగా పనిచేసిన కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఉన్నారు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గెలిచిన తర్వాత స్టోర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు గతంలో రానివారికి కొంతమంది కి ఇప్పుడు కాంటాక్ట్ వర్కులు సిమెంట్ రోడ్లు పనులు ఇచ్చి మీరే చేసుకోవాలని చెప్పితే దీన్ని కొంతమంది మండల పరిధిలో ఉన్నటువంటి పార్టీ సీనియర్ నాయకులు మీకు ఎవరు వర్క్ ఇస్తారు మీరు ఎలా చేస్తారో అనే విధంగా కార్యకర్తలు మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు గతంలో ఏ ఎమ్మెల్యే కూడా కార్యకర్తలను గుర్తించి వర్కులు ఇచ్చిన పాపాన పోలేదు కుల మతాలకు అతీతంగా సీనియర్ జూనియర్ అనే తేడా లేకుండా అందరూ కష్టపడ్డారు అందరికీ న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే అందరికీ వర్కులు ఇచ్చారు కొంతమంది మాకు తెలియ కుండా మీరు ఇందులో వచ్చిన వారి దగ్గరికి వెళ్లి ఎలా పనులు ఒక కార్యకర్తకు 10 లక్షల5 లక్షలువర్క్ ఇచ్చి ఉంటే మాకు తెలియకుండా మీరు ఎలా చేస్తారని చెప్పడంపై పలు అనుమానాలకు తావిస్తోంది ఏది ఏమైనా గెలుపు కోసం పని చేసిన వారికి గుర్తింపు ఇచ్చి న్యాయం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఆర్డీఓ ను మర్యాదపూర్వకంగా కలసిన ఆర్టీసీ డియం

**కావలి అక్టోబర్ 08 సూర్య న్యూస్** నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ సన్నీ వంశీకృష్ణను ఎపియస్ ఆర్టీసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు



మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డియం శ్రీనివాసులు మాట్లాడుతూ, గ్రూపు వన్ టాపర్ కావలి ఆర్డీఓ గా కావలి డివిజన్ ప్రజల అదృష్టం అని, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలు విజయవంతానికి తమ డిపో కార్మికులు రవాణా విషయంలో తమ శక్తి మేరా కృషి చేసి, వోటింగ్ యంత్రాలు, విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సకాలంలో గమ్యాలకు చేర్చి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారని వివరించారు. ఆర్డీఓను కలసిన వారిలో ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్ లు ఉన్నారు.

## మూల నక్షత్రం రోజు ప్రజలకు మరింత సౌకర్యాలను కల్పించండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ అక్టోబర్ 08 సూర్య న్యూస్** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం శాఖధిపతులతో, దసరా నవరాత్రుల ఏర్పాట్లలో



ఫీల్డ్ వర్క్ లో ఉన్న అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా మూల నక్షత్రం రోజు అమ్మవారి దర్శనానికి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి, ఏర్పాట్లను మరింత పెంచి, భక్తులకు ఎటువంటి ఇబ్బంది, లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు వరకు చేస్తున్న ఏర్పాటులలో ఎటువంటి లోపం లేకుండా చూసినందుకు సిబ్బందిని ప్రశంసిస్తూ, మూల నక్షత్రం రోజు కూడా ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా భక్తుల వద్దకు వెళ్లి సిబ్బంది చూసుకొని, అధికారులను ఆదేశించారు. భక్తులు అధిక శాతం లో వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల వద్దకు తామే ఒకటికి రెండుసార్లు వెళ్లి క్యూ లైన్ లో ఉన్న భక్తులకు త్రాగునీరు అందించడంలో ఎటువంటి చాప్యం వహించరాదని అన్నారు.

## కరెన్సీ నోట్లతో లక్ష్మి దేవికి ప్రత్యేక అలంకరణ



**ఆత్రేయపురం అక్టోబర్08 సూర్య న్యూస్:** మండలం ర్యాలి కాశీ అన్నపూర్ణ దేవాలయంలో దసర సందర్భంగా లక్ష్మీ దేవి కి ఒక రూపాయి నుండి 500 నోట్ల తో చేసిన అలంకరణ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భగవత్ గీత శిక్షకురాలు నరకుల వెంకట మహాలక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులు భగవత్ గీత పారాయణం చేశారు. ముందుగా లక్ష్మీ దేవికి పురోహితులు ప్రసాద్ ఆధ్వర్యంలో కారన్సీ నోట్లతో ప్రత్యేక పూజలు చేశారు. కార్య క్రమం లో ఆలయ కమిటి చైర్మన్ చింతా సూర్య చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మరమ్మతుకు రూ.103 కోట్లు

**లోన్ మంజూరు చేసిన ప్రపంచ బ్యాంకు**

**నవంబర్ లో టెండర్లు.. శ్రీశైలంలో ముగిసిన పరిశీలన**

**శ్రీశైలం అక్టోబర్ 08 సూర్య న్యూస్** శ్రీశైలం జలాశయంపై ప్రపంచ బ్యాంక్, డ్యామ్ సేఫ్టీ, సీడబ్ల్యూసీ అధికారుల పరిశీలన ముగిసింది. రెండు రోజులుగా ప్రపంచ బ్యాంకు





ప్రతినిధులు అధికారు లతో కలిసి సమావేశమై జలాశయానికి సంబంధించిన ప్లాంజ్ ఫుల్, అప్రోచ్ రోడ్డు డ్యామ్ గేట్ల వివరాలు అడిగి తెలుసుకున్నా రు. ఫస్టేజ్ లో డ్యామ మరమ్మతుల కోసం రూ.103 కోట్లు ఆమోదం తెలిపారు. అం తకుముందు జలాశయం వ్యూ పాయింట్ వద్ద డ్యామ్ సేఫ్టీ, సీడబ్ల్యూసీ అధికారులతో ముఖాముఖిగా చర్చించి జలాశయానికి సంబంధించిన మరమ్మతుల వివరాలను సమర్పించారు. అనంతరం సీఈ కబీర్ మా ట్లాడుతూ డ్యామ్ మరమ్మతుల ఫేజ్ 1 కింద రూ.103 కోట్లకు ప్రపంచ బ్యాంకు ప్రతిని ధులు ఆమోదం లభించిందని ఈ సంవత్సరం నవంబర్ లో డ్యామ్ మరమ్మతులకు టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. గతంలో వరదల కారణంగా డ్యాం ముందు భాగంలో ఏర్పడిన ప్లాంజ్‌ఫుల్‌కి ముఖ్యంగా రూ.10 కోట్లు కేటాయింపు ఉంటుందన్నారు. అలాగే జలాశయం అప్రోచ్ రోడ్డు, కొండ చరియల మరమ్మతులకు మొదటి విడతగా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు అంగీకారం తెలిపారన్నారు. అయితే 2011 నుంచి 2024 వరకు పూడిక ద్వారా జలాశయం 9 టీఎంసీలు నీరు మాత్రమే తగ్గిందని డ్యామ్ సేఫ్టీ అధికారి నూతన కుమార్ చెప్పారు. డ్యాం ముందు భాగంలో ఏర్పడిన ప్లాంజ్ ఫుల్ ప్రస్తుతం సుమారు 46 మీటర్ల లోతు ఉందని అలానే మరో మూడు సంవత్సరాల తర్వాత మళ్లీ పూడికపై అధ్యయనం చేస్తామని నూతన కుమార్ వెల్లడించారు.

## దసరా దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు

**యాడికి అక్టోబర్ 08 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని మెయిన్ బజార్లో దసరా దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లతో ధమాకా సేల్ నడుస్తోందని వర్ష



ఎలక్ట్రానిక్స్ యజమాని చంద్రమౌళీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ ఆఫర్లలో బజాజ్ ఫైనాన్స్ ద్వారా ఎలక్ట్రానిక్ వస్తువులు వాషింగ్ మిషన్లు, టీవీలు, ఫ్రిజ్జులు, కూలర్లు, ఇన్వర్టర్, బ్యాటరీలు కేవలం రూపాయి మాత్రమే చెల్లించి తీసుకోవచ్చుని తెలియజేశారు. బజాజ్ ఫైనాన్స్ వారు యాడికి మండల కేంద్రం నుంచి 25 కిలోమీటర్ల పరిధి పెంచారని కావున ఈ అవకాశాన్ని యాడికి మండలా చుట్టుపక్కల ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. పండుగ ఆఫర్ల సందర్భంగా యాడికి బస్టాండ్ సర్కిల్లో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేశామని ఈ కౌంటర్లో పైన ఆఫర్లు వర్తిస్తాయని చంద్రమౌళి తెలిపారు.

### ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు...

# జిల్లాలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు

**కర్నూలు అక్టోబర్ 08సూర్య న్యూస్ :** జిల్లాలో ఈ నెల 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు పల్లె పండుగ- పంచాయతీ








వారోత్సవాలను నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 14వ తేదీ నుంచి 20వ తేదీవరకు 'పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు' నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండుగ - పంచాయితీ వారోత్సవాల సందర్భంగా జిల్లాలో రూ. 105 కోట్లతో సిమెంట్ రోడ్లు, గోకులంలు తదితర పనులకు శంకుస్థాపనలు నిర్వహించనున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి శాసనసభ్యులతో సంప్రదించి రోజువారీ షెడ్యూల్ ను రూపొందించడం జరుగుతోందని తెలిపారు. గ్రామ సచివాలయ, ఉపాధి హామీ, లైన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది అందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అలాగే ప్రతి గ్రామ పంచాయితీలో ఈ ఏడాది చేపట్టబోయే పనులు, పూర్తి చేసిన పనుల వివరాలు తెలియపరిచే సిటిజెన్ నాలెడ్జ్ బోర్డు ను ఏర్పాటు చేయడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఇన్చార్జి డ్వామా పిడి మాధవీ లత, పంచాయతీ రాజ్ ఎస్ ఈ రామచంద్రా రెడ్డి, ఈ ఈ మద్దన్న, జడ్పీ సీఈవో నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న

## రాష్ట్ర మంత్రి అనగాని

**విజయవాడ అక్టోబర్ 08 సూర్య న్యూస్** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో



దర్శనమిస్తున్నారు. రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామాత్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ సతీసమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలు, అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులకు క్యూ లైన్ ల అందిస్తున్న సౌకర్యాలపై అధికారులనుమంత్రి అనగాని సత్య ప్రసాద్ అడిగి తెలుసు కున్నారు.

### ఎంపీడీఓ ఈ ఓ ఆర్ డి ని కలిసి ప్రజా సమస్యలు...

## పరిష్కరించండి..ఆర్ ఆర్ రమేష్

**పామిడి అక్టోబర్ 08 సూర్య న్యూస్** నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరామ్ మరియు పామిడి మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు





మంగళవారం పామిడి పట్టణం ఎంపీడీఓ తేజోష్ణ మరియు ఈఓ ఆర్ డి రాజేంద్ర కృష్ణ కుమార్ లను మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయం నందు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం ఆర్ ఆర్ రమేష్ మాట్లాడుతూ గతంలో చాలామంది రైతులు ప్రజలు వైయస్సార్ పార్టీలో కొంతమంది అధికారులు నాయకులు కలిసి ఇబ్బందులకు గురిచేశారు ఇప్పుడొచ్చిన కొత్త అధికారులైనా ప్రజలకు రైతులకు అన్ని రకాల ఉపయోగపడే విధంగా ప్రజలు వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, రాజేష్ నాయక్, వడ్డే ఆనంద్ బాబు,రమేష్ నాయక్,సుంకప్ప,వెంకటేష్, దేవదాసు, పల్లె శ్రీనివాసులు, వడ్డే సుదర్శన్,నాగ భూషణ్,,శ్రీనివాసులు,వీరాంజనేయులు,సంజీవ,తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం ఎమ్ పి డి ఓ గా జి. విజయలక్ష్మి

**మహబూబాబాద్ అక్టోబర్ 08 సూర్య న్యూస్:** బయ్యారం ఎమ్ పిడిఓ గా జి.విజయలక్ష్మి తన బాధ్యత లను సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సార్వత్రిక ఎన్నికల ముందు ఎమ్ పిడిఓగా శ్రీనివాసరావు విధులు నిర్వహణలో ఆగష్టు మాసంలో అనారోగ్యంతో మృతిచెందినట్లు తెలిపారు. ఈ స్థానంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న దైవాధీనంనకు జిల్లా అధికారులు ఇంచార్జి ఎమ్ పిడిఓ గా నియమించారు. కొరవి ఎమ్ పిడిఓ విధులు నిర్వహించి బదిలీ పై బయ్యారం వచ్చి,అనివార్య కారణాలతో ఈ నెల 3 వరకు సెలవు పెట్టి ఈ నెల 4న,జిల్లా జెడ్పీ సిఇఓ నర్మధకు రిపోర్ట్ చేసి డ్యూటి లో జాయిన్ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది,మండల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### మహానంది పుణ్యక్షేత్రంలో

## ఉచిత దర్శనం ఉందా...లేదా..?

**భక్తులకు కనపడని ఉచిత దర్శనం బోర్డు**

**ఎక్కడో మూలన ఏర్పాటు చేసిన దేవస్థానం అధికారులు**

**మహానంది అక్టోబర్ 08 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో ఉచిత దర్శనం ఉందా? లేదా? అనే ఆలోచన లో ఉన్న భక్తులు..నిత్యం వేల సంఖ్యలో కర్ణాటక ,మహారాష్ట్ర తెలంగాణ ,తమిళనాడు రాష్ట్రాల నుంచి మహానందీశ్వర, శ్రీ కామేశ్వరి అమ్మవార్ల దర్శనార్థం భక్తాదులు వస్తుంటారు. అయితే దర్శనార్థం లోపలికి వెళ్ళిన భక్తులు ఉచిత దర్శనం ఎక్కడ ఉందో వెతకాల్సిన పరిస్థితి వస్తుంది, ఒకవేళ అక్కడ ఉన్నటువంటి



సిబ్బందిని ఉచిత దర్శనం ఎక్కడ అని అడిగితే లేదనే సమాధానం కూడా వస్తుందని భక్తులు వాపోతున్నారు. మరికొందరు భక్తులు ఎక్కడో మూలన ఉన్న దర్శన వేళల బోర్డును గమనించి ఉచిత దర్శనం ఉంది. కదా అని ప్రశ్నిస్తే, అక్కడ ఉన్నటువంటి సిబ్బంది ఈ సమయంలో ఉచిత దర్శనం ఉండదు టికెట్ కొనవల్సిందే అని కరాకండిగా చెప్పేస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా దేవస్థానం ఉన్నతాధికారులు స్పందించి ఉచిత దర్శన భాగ్యాన్ని కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

## రావులపాలెం జాతీయ రహదారిపై వ్యక్తి మృతి

**ఆత్రేయపురం అక్టోబర్08 సూర్య న్యూస్:** రావులపాలెం మండలం రావులపాలెం జాతీయ రహదారిపై వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు సమయంలో రావులపాలెం గ్రామం పెనుమత్స






శివరామరాజు 60 సంవత్సరాలు అనే వ్యక్తి లక్కీ దాబాలో సప్లయర్గా పనిచేస్తున్నాడు, ఆ దాబాలో పనిచేస్తూ మంగళవారం ఉదయం తను పనిచేస్తున్న దాబా వద్ద నుండి టీ తాగడానికి రావులపాలెం సెంటర్ కు వచ్చి తిరిగి నడుచుకుంటూ తన పనిచేయడానికి దాబా వద్దకు వెళుతుండగా అదే సమయంలో వెనుక వైపు నుండి తణుకు నుండే రాజమండ్రి వైపు పోవు ఏపీ 39 ఈవి 23 55 నెంబర్ గల లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా హారన్ కొట్టకుండా వచ్చి గుద్దడంతో శివరామరాజు అక్కడికక్కడే మృతి చెందినట్లు, మృతుని మేనల్లుడు అయిన ములగపాటి అయ్యప్ప రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రావులపాలెం టౌన్ సిఐ శేఖర్ బాబు, ఎస్సై చంటిబాబు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు వివరించారు.

# విద్యార్థులకు సాంకేతికత వినియోగం ఎంతో అవసరం

**ఇంటర్న్షిప్ చేస్తున్న విద్యార్థులను సందర్శించిన హెచ్ ఎమ్, ఓకేషనల్ కోఆర్డినేటర్**

**నందవరం అక్టోబర్ 08 సూర్య న్యూస్** విద్యార్థులకు నిజ జీవితంలో సాంకేతికత వినియోగం ఎంతో అవసరం అని, హెచ్ ఎమ్ శివరాం, ఓకేషనల్ కోఆర్డినేటర్ క్రిష్ణ చైతన్య అన్నారు. మంగళవారం నందవరం లో ఇంటర్న్షిప్ చేస్తున్న విద్యార్థులను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరంలోని జిల్లా పరిషత్ పాఠశాల 10వ తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థిని, విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం శ్రీ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యక్ష శిక్షణ పొందుతున్నారని,ఈ విద్యార్థులు 7వ రోజు వివిధ ఎలక్ట్రానిక్స్ మరమ్మత్తు కేంద్రాలు, సీఎస్ సి కేంద్రాలు, మీసేవ, సచివాలయాలలో ప్రత్యక్ష శిక్షణ పొందుతున్నారన్నారు. ఈ శిక్షణ కేవలం పాఠ్యపుస్తకాలలోని జ్ఞానానికి మించి, విద్యార్థులకు నిజ జీవిత పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్స్ పరికరాలను ఎలా మరమ్మత్తు చేయాలి, ఈ రంగంలోని అవకాశాలు ఏమిటి అలాగే ఐటీ ని మన నిజ జీవితంలో సాంకేతికత వినియోగం వంటి అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహనను కలిగించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తులో ఈ రంగాలలో కెరీర్‌ను ఎంచుకోవాలని ఆలోచిస్తే, దానికి అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను





పొందుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 09 అక్టోబర్, 2024

# అంటరానితనం,కులవివక్షపై పోరాటమే కెవిపిఎస్ లక్ష్యం

**నందవరం అక్టోబర్ 08 సూర్య న్యూస్** అంటరానితనం,కులవివక్షపై పోరాటం చేస్తూ దళిత ప్రజలకు 26 సంవత్సరాలుగా అండగా నిలిచిన సంఘం కెవిపిఎస్ అని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవసహాయం అన్నారు.దళిత ప్రజల కోసం ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేస్తూ కెవిపిఎస్ 26 వసంతాలు పూర్తిచేసుకుందని దేవసహాయం తెలిపారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు 26 ఆవిర్భావ దినోత్సవాన్ని నందవరం గ్రామంలో జరుపుకున్నారు.ఈ సందర్భంగా 26 ఆవిర్భావ దినోత్సవ జండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గురుశేఖర్ మాట్లాడుతూ.దళిత ప్రజల పక్షాన నిలిచి అలుపెరుగని పోరాటాలను చేస్తూ 26వ సంవత్సరాలు కెవిపిఎస్ సంఘాన్ని నడిపిన యూనియన్ నాయకులకు అభినందనలు తెలిపారు.రాబోయే కాలంలో దళితులకు మరింత అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం జయరాజు,షాద్రక్ కేవీపీస్ నాయకులు దాస్,రాయచోటి దేవపుత్ర, స్వామి దాస్,మండల వివిధ సంఘాల నాయకులు,కేవీపీస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నరసింహారావు ని సాయికృష్ణను పరామర్శించిన ఎమ్మెల్యే

**ఆత్రేయపురం అక్టోబర్08 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు . మండల తెలుగు దేశం పార్టీ నాయకులు,వాడపల్లి దేవ స్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహరావు ఇటీవల అస్వస్థకు గురవడంతో రాజమండ్రిలోని వారి గృహంలోను నరసింహారావు ని ఎమ్మెల్యే బండారు పరామర్శించారు, అలాగే అలాగే రాజమండ్రి బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తుపాకుల సాయికృష్ణను పరామర్శించి ధైర్యం చెప్పారు.



## మొక్కజొన్న పంట నష్టపరిహారం ఇప్పించండి

కౌలు రైతుల సంఘం డిమాండ్

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 08 సూర్య న్యూస్** ఎండనక వాననక ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతుకు నకిలీ మొక్కజొన్న విత్తనాలు అమ్మి ఆర్థికంగా నష్టపెట్టి మోసగించిన షాపు యజమానిపై విత్తనాలు తయారుచేసిన కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతివృష్టి అనావృష్టి వలన చీడపీడలు సోకితే మందులు పిచికారి చేసి ఆ పంటను కాపాడుకుంటే నకిలీ విత్తనాలు అమ్మి రైతును నిలువునా ముంచిన దళారులపై వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన రైతులు కౌలు రైతులకు తిరువూరు పట్టణానికి చెందిన గణేష్ సాయి అండ్ పెస్టిసైడ్స్ షాపు యజమాని నకిలీ మొక్కజొన్న విత్తనాల అమ్మారని అదే మని ప్రశ్నించగా నాకు సంబంధం లేదు కంపెనీ వారు నాకు ఇచ్చారు నేను మీకు ఇచ్చానని మీ శాతనైనపని చేసుకోమనటం పై డేవిడ్ మండిపడ్డారు. పంట వేసి 95 రోజులు దాటిన మూడు అడుగుల మేర కూడా పంట పెరగలేదని ఒక్కొక్క కాండానికి మూడు నాలుగు చిన్న చిన్న మొక్కజొన్న పిలకలు వచ్చాయని వ్యవసాయ అధికారులు కూడా పంటను పరిశీలించారని ఆయన తెలిపారు.



## ఐసీఐసీఐ బ్యాంకు కుంభకోణంలో ప్రతి బాధితుడికి న్యాయం జరగాలి: ప్రత్తిపాటి

**చిలకలూరిపేట అక్టోబర్ 08సూర్య న్యూస్** సంచలనంగా మారిన ఐసీఐసీఐ బ్యాంకు కుంభకోణంలో నష్టపోయిన ప్రతిఒక్క బాధితుడికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. మాజీ మేనేజర్, గోల్డ్ అప్రైజర్ కలసి కోట్లాది రూపాయలకు మోసం చేస్తుం టే బ్యాంకు యంత్రాంగం కళ్లు మూసుకుందా అని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. మొదట చిలకలూరిపేట అనుకుంటే నరసరావుపేటలోనూ ఇదే తరహా మోసం వెలుగుచూడడం, అదే మేనే జర్ విజయవాడలోనూ పనిచేయడంతో అక్కడ ఇంకా ఏం చేసి ఉంటారనే అనుమానలు కలుగు తున్నాయన్నారు. ఇదే విషయంపై మంగళవారం మీడియాకు లేఖ విడుదల చేశారు ప్రత్తిపాటి. ఇంటిదొంగలే కోట్లు కొల్లగొట్టిన ఈ కేసులో సీబీఐ విచారణ కూడా జరిపించాల్సిన అవసరం ఉం దన్నారు. బ్యాంకులో మాయం అయిన బంగారం, ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంబంధించి ప్రతి పైసా ఖాతాదారులకు తిరిగివ్వాలని స్పష్టం చేశారు. అందుకు సంబంధించి నిర్దుష్టమైన హామీ ఇవ్వడ ంతో పాటు, నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. అసలు ఇంతపెద్దమొత్తంలో మోసం జరిగే వరకు బ్యాంకు ఉన్నతాధికారుల పసిగట్టకుండా ఉండడం విచారకరం అన్నారు ప్రత్తిపాటి. సాధారణంగా ప్రతిబ్యాంకులో బంగారానికి సంబంధించి ఆడిట్ జరుగుతుందని.... కానీ ఈ కేసులో అలా ఆడిట్ జరగలేదా.... లేదంటే ఆ పై స్థాయివాళ్లు కూడా కుమ్మక్కయ్యారా అనే ప్రశ్నలకు బ్యాంకు సమాధానం చెప్పా లన్నారు. నమ్మకంగా, భద్రంగా ఉంటాయని బ్యాంకుల ను ఆశ్రయిస్తే అక్కడ కూడా ఇలా జరిగితే ఎలా ఆలోచించుకోవాలని సూచించారు. డిపాజిట్లు, రుణాలకు సంబంధించి రశీదులపై ఏమైనా అనుమానాలుంటే ఆయాతేదీల సీసీ ఫుటేజీలను పరిశలించి అయినా బాధితులకు న్యాయం చేయాలి తప్ప, నష్టపోయిన వారిని మరింత ఇబ్బంది పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదుచేసి అరెస్టు చేయాలని, మరొక్కసారి ఇలాంటివాటికి అస్కారం లేకుం డా సరిదిద్దుకోవాలని స్పష్టం చేశారు.



## పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

**ఆత్రేయపురం అక్టోబర్08 సూర్య న్యూస్:** పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై బి శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం లొల్ల గ్రామ శివారున పేకాట ఆడుతున్న 3 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3700 క్యాష్ సీజ్ చేసామన్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేశామన్నారు. గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన జూదం ఆడిన నాటు సారా తయారు చేసిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అలాగే ఇటువంటి వారి పట్ల ప్రజలు వారు వివరాలు పోలీసులకు తెలిపి సహకరించాలని కోరారు.



# మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గౌరవ వేతనం 10,000 ఇవ్వాలి

**గోపాలపురం అక్టోబర్ 08 సూర్య న్యూస్** మధ్యాహ్న భోజన పథకం కార్మికుల కు నెలకు గౌరవ వేతనం 10,000 చెల్లించాలని మధ్యాహ్నం భోజన పథకం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే బుచ్చిబాబు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ ఆవరణలో మిడ్ డే మీల్స్ కార్మికులను ఉద్దేశించి కుందేటి అనంతలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం భోజన పథకం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుచ్చిబాబు మాట్లాడుతూ పిల్లలకు ఇచ్చే మెనూ మార్చాలని వీరికి పది నుండి 15 రూపాయలు.మెస్ చార్జీలు పెంచాలని. గ్యాస్ వంట కార్మికులకు ఉచితంగా సరఫరా చేయాలనిఈ జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం లో పనిచేస్తున్న కార్మికులను తొలగించారని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో రాజమండ్రి డిఇఓ ఆఫీసు ముందు ధర్నా కూడా నిర్వహిస్తామని, బుచ్చిబాబు కార్మికులకు పిలుపు ఇచ్చారు.జిల్లాలో ఉన్న మండలాల తో పాటు,మండలాలు విస్తరించి సంఘా లను బలోపేతం చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పిలుపునిచ్చారు పెండింగ్ లో ఉన్నటువంటి జీతాలు మరియు వంట బిల్లులు వెంటనే విడుదల చేయాలని,వంట కార్మికులను తొలగించరాదని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని. పీఎఫ్. ఈఎస్ఐ. సౌకర్యం కల్పించాల నీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దాకే లక్ష్మీకాంతం, నేలపాల సత్యవతి, వాసుబోయిన. నాగమణి, దుర్గ,ముప్పిడి మంగ.లింగం కుంటి, బేబీ,మార్పు రజిని,పోచమ్మ,గన్నెమ్మ, భారతి, శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.




## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**యాడికి అక్టోబర్ 08 సూర్య న్యూస్:** మండలంలోని యాడికి మరియు చందన గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్తి డివిజన్ ఏ డీ ఏ వెంకటరాముడు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ డీ ఏ వెంకటరాముడు మాట్లాడుతూ ప్రస్తుతం యాడికి మండల వ్యాప్తంగా వర్షం తక్కువగా ఉన్నందున కరువు స్థితులను అంచనా వేసి పై అధికారులకు పంపడం జరుగుతుందని, పంట పరిస్థితులను, పంట దిగుబడులను గూర్చి రైతులతో చర్చించడం జరిగింది, అలాగే పత్తి పొలాలను సందర్శించడం జరిగింది, ప్రస్తుతం పత్తిలో గులాబీ రంగు పురుగు బెడద ఎక్కువగా ఉందని దీని నివారించుటకు స్పైనోసాడ్ ను సకాలంలో వాడడం మంచి ఫలితాలను ఇస్తుందని అలాగే పత్తి విత్తిన 45 రోజుల తర్వాత పుష్పించే దశలో లింగాకర్షణ బుట్టలను ఎకరాకి ఎనిమిది చొప్పున పొలంలో ఏర్పాటు చేసి పంట ఆఖరి కోత పూర్తయ్యే వరకు వాటిని పొలంలోనే ఉంచినట్లయితే గులాబీ రంగు పురుగు బెడద నుండి తప్పించుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, వ్యవసాయ విస్తరణ అధికారి జహీరున్, గ్రామ వ్యవసాయ అధికారి నాగలక్ష్మి మరియు రేష్మ గ్రామ రైతులు పాల్గొన్నారు.






## ఆశా వర్కర్ సమస్యలను పరిష్కరించాలి

సిఐటియు మండలం అధ్యక్షుడు కృష్ణ

**హాలహర్వి అక్టోబర్ 08 సూర్య న్యూస్** ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల అధ్యక్షుడు కృష్ణ అన్నారు. మంగళవారం హాలహర్వి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్ ఆధ్వర్యంలోని డాక్టర్ మనసుర్ వలికీ వినతి పత్రం సమర్పించారు. కనీసం వేతనం ఇవ్వాలన్నారు. రాజకీయ వేధింపులు తగ్గించాల న్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల ఐక్యత వర్ధిల్లులా అన్నారు.ఒప్పంద జీవోలు వెంటనే ఇవ్వాలి.60 సంవత్సరాల నిండిన ఆశాల రిటైర్మెంట్ ను జీవోలను విడుదల అయ్యేవరకు ఆపాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో నేపథ్యంలో ఆశా వర్కర్లకు విడుదల చేయవలసిన ఒప్పంది జీవోలు తాత్కాలికంగా నిరుపదలు చేసినవి వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు విటల్,ఆశ వర్కర్లు శివమ్మ,విజయ్ లక్ష్మీ,సునిత, ద్రాక్షవేణీ, సూజత, అంప్పమ్మ, చంద్రకళ, సునిత, సూజత, శ్రీలక్ష్మి, మల్లమ్మ, జయమ్మ, రామేజాబీ, చేన్నవీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మ సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు

**ఉదయగిరి అక్టోబర్ 08 సూర్య న్యూస్** అమ్మ భవాని దుర్గ భవాని అంటూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు విజయవాడలోని ఇంద్ర కిలాద్రి పై వెలసియున్న కనకదుర్గమ్మ తల్లిని మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి ఘన స్వాగతం పలికి కనకదుర్గమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గోత్రనామాలతో అర్చనలు చేశారు.అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, దేవీ నవరాత్రులలో అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.దేశం అలాగే రాష్ట్ర నాయకులు మెట్ట ప్రాంత వాసులకు అమ్మవారు చల్లని దీవెనలు అందించి సుఖసంతోషాలతో ఉండాలని, కోరుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా కరువు కాటకాలు లేకుండా రాష్ట్రం పాడి పంటలతో, పరిశ్రమల రాకతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ న్యాయవాదిగా కే సిద్ధప్ప

సిద్ధప్పను సన్మానించిన న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 08 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం లో ఉన్న తాళ్లూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో ప్రభుత్వ న్యాయవాదిగా సీనియర్ న్యాయవాది కే సిద్ధప్పను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక న్యాయవాదులు మరియు బార్ అసోసియేషన్ సభ్యులు కే సిద్ధప్పను ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు.ప్రభుత్వం తరఫున మరియు నిరుపేదల న్యాయ సమస్యలను కే.సిద్ధప్ప పరిష్కరిస్తారని ఎందుకు ప్రభుత్వం గుర్తించి ఆయనను ఏపీజీగా నియమించినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం కే సిద్ధప్ప మాట్లాడుతూ ప్రభుత్వం తనను గుర్తించి ఏపీజీగా బాధ్యతలు ఇచ్చినందుకుగాను అలాగే టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ కు ఆయన ఎంతో రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా లీగల్ సెల్ నాయకులు జనార్ధన్, విజయభాస్కర్, వీరేష్, నేమ్కల్ వలి సాబ్, వాయుజీవోతమ రావు, ప్రవీణ్ కుమార్, రాజగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## దుర్గామాత అమ్మవార్లకు భాగ్యలక్ష్మి,ధనలక్ష్మి రూపంలో కరెన్సీ నోట్లతో అలంకరణ

చెరుకుపల్లి నర్సయ్య దంపతులు


**మహబూబాబాద్ అక్టోబర్ 08 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ , పోలీస్ స్టేషన్ వీధిలో లో 6వ రోజు,ధనలక్ష్మి ,ధాన్యలక్ష్మి అవతారం లో దుర్గామాత ధర్శనం చేశారు. ఈసంద ర్భంగా చెరుకుపల్లి నర్స య్య ,నాగమణి దంపతులు దుర్గామాత అమ్మ వారి విగ్రహాలకు కరెన్సీ నోట్లు 100 రూపాయలు, 20 రూపాయల నోట్లతో అలంకరించుకొని భాగ్యలక్ష్మి , ధనలక్ష్మి అమ్మవార్లులుగా భక్తులకు దర్శనం ఇచ్చినారు. దుర్గామాత అమ్మవారి పై ఉన్న భక్తి బావం భక్తి శ్రద్ధలతో( 5000) రూపాయలతో గాంధీ సెంటర్లోని అమ్మవారిని వంద రూపాయల నోట్లతో అలంకరించి పూజలు చేసినారు. అంతేకాక బయ్యారంలోని పోలీస్ స్టేషన్ బజార్లో ఉన్న అమ్మవారిని ( 3000) రూపాయలతో దుర్గామాత అమ్మవారికి ఆరవ రోజు 100 రూపాయలు 20 రూపాయలతో అమ్మవార్లను అలంకరించి పూజలు నిర్వహించారు. వారి భక్తికి మెచ్చి గ్రామంలోని భక్తులు అమ్మ వారిపై ఉన్నటువంటి అభిమానాన్ని కొనియాడుతూ బయ్యారం పిఎసిఎస్ డైరెక్టర్ చెరుకుపల్లి నాగమణి నరసయ్య దంపతులు భక్తిని మెచ్చుకొని అందరూ వారిని కొనియాడారు.ఇలాగే ప్రతి సంవత్సరం అమ్మవారికి సహాయ సహకారాలు అందించాలని, అలాగే వారి కుటుంబం చల్లగా ,నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వారిని దీవించారు. అమ్మవారి కరుణ కటాక్షం వారికి వారి కుటుంబానికి నిండుగా ఉండాలని స్థానిక దుర్గామాత భక్తులు దీవించారు.





## మాధవేశ్వరీ దేవి అవతారంలో అలరించిన అమ్మవారు

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 08 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లా సాలూరు నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు మాధవేశ్వరీ దేవి అవతారంలో అలరించారు.ఈ నేపథ్యంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. పూజలలో భాగంగా అమ్మవారికి కుంకుమార్చన బండారా అర్చన ఆకు పూజ తదితర పూజలను నిర్వహించి అమ్మవారిని ప్రత్యేక అలంకరణగా అలంకరించి భక్తులకు చూపరులకు ప్రసన్నం గావించారు. శరన్నవరాత్రి లో భాగంగా ఆరవ రోజు కావడంతో మాధవేశ్వర దేవి అవతారంలో కన్యకాపరమేశ్వరి దేవి భక్తులకు రమణీయంగా దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని సందర్శించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.





# రెడ్డి బంధువుల ఐక్యమత్యమే మహాబలం

కమ్యూనిటీ హాల్ నిర్మించుకుందాంసంక్షేమానికి కావాల్సిన నిధులను సమకూర్చుకుందాం

సేవా కార్యక్రమాలు నిర్వహించుకుందాం ...సంఘం గౌరవ అధ్యక్షులు లేళ్ల వెంకట్ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 08 సూర్య న్యూస్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెడ్డి బంధువులు ఐక్యంగా ముందుకు సాగితే మహాబలం సమకూరడంతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని కొత్తగూడెం రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి అన్నారు.కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కెసిఓఏ క్లబ్ లో మంగళవారంరెడ్డి సంక్షేమ సంఘం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా రెడ్డి సంఘాన్ని బలోపేతం చేసుకోవాల్సినఅవసరంఉందన్నారు.ఇందుకుగాను రెడ్డి బంధువులంతా ఏకం కావాలన్నారు. రెడ్డి సంక్షేమ సంఘానికి ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా సంఘాన్ని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గుర్తింపు కోసం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. కావాల్సిన నిధులను సమకూర్చు కుంటూ ఇతరులకు సేవా కార్యక్రమాలు నిర్వహించుకో వచ్చునని పేర్కొన్నారు.ముఖ్యంగా రెడ్డి కుటుంబంలో ఉన్న నిరుపేదలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్య వైద్య పరంగా రెడ్డి కులస్తులలో పేదలు ఉంటే వారి సంక్షేమానికి పాటు పడదామన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.కొత్తగూడెం రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా లేళ్ల వెంకట రెడ్డి, అధ్యక్షులుగా వజ్రాల జమలా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యరమల శ్రీనివాస రెడ్డి, కోశాధికారిగా కాసాని శ్రీనివాస రెడ్డి, గౌరవ సలహాదారు మేరెడ్డి జనార్ధన రెడ్డి, అధికార ప్రతినిధి వై.శ్రీనివాస రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో జవహర్ రెడ్డి, పోరెడ్డి గోపాల రెడ్డి, ముప్పాని సోమి రెడ్డి, కందుల సుధాకర్ రెడ్డి, లింగం పిచ్చి రెడ్డి, రెడ్డెం తులసి రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఓవర్ లోడుతో వాహనాలు నడిపితే...

# చర్యలు తప్పవు

: ఎస్సై బాల నరసింహులు

**హొళగుంద అక్టోబర్ 08 సూర్య న్యూస్:** మండలంలో అధిక లోడుతో వాహనాలు నడిపితే అట్టి వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని హొళగుంద ఎస్ ఐ బాల నరసింహులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మండలంలోని ఎల్లార్తి రోడ్డుపై వాహనాలను ఆపి తనిఖీ నిర్వహించారు. వాహనాల రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు మరియు ఓవర్ లోడ్ తో రవాణా చేపడుతున్న వాహన దారులకు జరిమానాలు విధించి వారికి మరొక మారు ఇలా చేయకుండా వాహనాల రికార్డులను సరిచూసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వాహనంతో పాటు సంబంధిత అధికారులను అన్ని కలిగి ఉండాలని నిబంధనలు నీరపు మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని లేనిచో వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలను స్పోర్టివ్ గా తీసుకోవాలి

ఆటలలో గెలుపు, ఓటములు సహజం:లింగంగౌడ్

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 08సూర్య వెలుగు న్యూస్** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంటు ఆటల పోటీలలో పాల్గొనే క్రీడాకారులను పరిచయం చేసుకున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్న కుమార్,భీమేశు,అశోక్ చారి,నాగరాజు, నాని తదితరులు పాల్గొన్నారు.



గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన

# చిన్నారులచే నృత్య ప్రదర్శన






**యాడికి అక్టోబర్ 08 సూర్య న్యూస్** మండలంలోని అమ్మవారి శాలలో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో వందన డాన్స్ అకాడమీ భరతనాట్యం ( క్లాసికల్) డాన్స్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారులచే నాట్య ప్రదర్శన కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో యాడికి ప్రజలు యాడికి ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం వాసవి సేవా సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు.

ఏపీ లో 12 యేళ్ల తర్వాత మారనున్న

# ఇంటర్ సిలబస్

వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 08సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియెట్ సిలబస్ మారనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్ అమలు చేసేందుకు ఇంటర్ బోర్డు కసరత్తు చేస్తోంది. వర్తమాన ప్రమాణాలకు అనుగుణంగా సిలబ స్‌లో మార్పులు చేయాలని అధికారులు నిర్ణయించారు. జాతీయ స్థాయి సిలబస్ అమలుకు అనుగుణంగా మార్పులు చేపట్టే దిశగా అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీలను నియమించనున్నారు. పాఠశాల విద్యా బోధనలో మార్పులపై అధ్యయనం కోసం విద్యాశాఖ అధికారులు ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. అదే విధంగా వివిధ రాష్ట్రాల్లో ఇంటర్ సిలబస్ అమలు తీరుపై ప్రత్యేక కమిటీలు అధ్యయనం చేస్తున్నాయి. వాస్తవానికి ఇంటర్ సిలబస్‌పై అధ్యయనం చేసి మార్పులు తేవాలని గత ప్రభుత్వం హయాంలోనే నిర్ణయించినప్పటికీ.. ఈ విద్యా సంవత్సరంలో అధ్యయనం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. దాదాపు 12 యేళ్లుగా పాత సిలబస్సే కొనసాగుతోంది. దీనిని 2011-12 విద్యాసంవత్సరంలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో ఎన్ఈపీ, వర్తమాన అంశాలను దృష్టిలో ఉంచుకుని సిలబస్‌ను సవరించి, దానిని 2025 -26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అమలు చేయాలని నిర్ణయించారు. ఆ తరువాత 2026 -27 విద్యా సంవత్సరంలో ఇంటర్ రెండో ఏడాది సిలబస్‌ను మార్చనున్నారు. ఇంటర్ విద్యా మండలి కమిషనర్, కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కృతికా శుక్లా ఇంటర్ విద్యలో పలు మారపులు తీసుకొచ్చారు.



## పాలసముద్రం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**గోరంట్ల అక్టోబర్ 08 సూర్య న్యూస్** మండలం లోని పాలసముద్రం గ్రామపంచాయతీలో మండల వ్యవసాయ అధికారి మునికృష్ణ ఆధ్వర్యంలో రైతులకు పొలాలు,పంటలు ఏవిధంగా వేసుకోవాలి ఏ టైమ్ లో ఏమి ఏమి మందులు వాడాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు,అదే విధంగా అన్నిరకాల మందులును ప్రభుత్వం సబ్సిడీ మీద అందిస్తున్నదనీ రైతులు వినియోగించుకోవాలని తెలిపారు, అనంతరం రాగిమేకలపల్లి నరసింహులు పొలం లో పంట కోతలు నిర్వహించారు, గ్రామ సర్పంచ్ గంగప్ప, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బోయ సాధికారిక కమిటీ సభ్యులు బెల్లాలచెరువు చంద్ర,క్లస్టర్ ఇన్చార్జి బి.ఏ.మనోహర్ కె.మూర్తి, కె జయచంద్ర రెడ్డి, మల్లి,పుర్రోళ్ళ ఆదినారాయణ,కాటే పల్లి అంజి,బాలరాజు,శ్రీరాములు,మల్లి కార్జున, రామే నాయక్(సచివాలయం అగ్రికల్ చైర్ ఆఫీసర్) పాల్గొన్నారు.



# నాణ్యమైన ధాన్యానికి గిట్టుబాటు ధర సాధించుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి రాజారావు

**గోపాలపురం అక్టోబర్ 08 సూర్య న్యూస్:** ధాన్యం కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని కి గిట్టుబాటు ధర సాధించుకోవాలని మండల వ్యవసాయాధికారి బి రాజారావు సూచించారు. మంగళవారం మండలంలోని గుడ్డిగూడెం, సంజీవపురం గ్రామాలలో..పొలం పిలుస్తుంది కార్యక్రమం గ్రామ సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి.బి రాజారావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విధానంలో మార్పులను గురించి రైతులు,రైస్ మిల్.కి ధాన్యం బస్తాలు అమ్ముకునేఅవకాశం ఉందని తెలిపారు. గ్రామాల్లో ట్రాక్టర్లు మినీ లారీలకు జిపిఎస్ లను ధాన్యం రవాణా చేయాలని కోరారు. రైతులు ధాన్యం రైతు సేవా కేంద్రాలకు, ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఆరబెట్టి శుభ్రం చేసి, ధాన్యానికి, ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు 2,300 చొప్పున రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందనితెలిపారు. ఉద్యాన శాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా రైతులకు పండ్లతోటల పెంపకంలో భాగంగా మామిడి, జీడి మామిడి, కొబ్బరి, ఆయిల్ ఫామ్ వంటి తోట పంటలు వేసుకోవడానికి వాటిలో, అంతర పంటలు, సాగు చేసుకోవడానికి కోకో, వంటి పంటలకు రాయితీని ఇస్తున్నట్లుగా తెలిపారు. నీటిని ఆదా, సూక్ష్మ సేద్యం, ఐదు ఎకరాలు లోపు విస్తీర్ణం కలిగిన రైతులకు 90% రాయితీపై డ్రిప్పుపరికరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లుగా తెలిపారు. ఉద్యాన పంటల ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి అధిక ఆదాయం సాధించడానికి, రూ.5 లక్షల నుండిరూ.15 లక్షల వరకు ప్రభుత్వం రాయతీస్తుందని, రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పశు వైద్యాధికారి డాక్టర్ ధరీన్ బాబు మాట్లాడుతూ పాడి రైతులకు బస్సు కిసాన్ క్రెడిట్ కార్డు పథకం కింద బ్యాంకుల నుండి రైతు అర్హతను బట్టి 40 వేల నుండి 80,000 వరకు క్రెడిట్ కార్డు రూపంలో రుణం మంజూరు చేస్తారని అన్నారు. ఆడదూడలు సంతతిని పెంపొందిం చే, రాయితీపై కృత్రిమ గర్భధారణ చేయించడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా రైతుబంధు పథకం ద్వారా రైతులు వారు పండించినటువంటి పంటకు ప్రస్తుత తరుణంలోగిట్టుబాటు ధర లేనప్పుడు పంట ఉత్పత్తులను నిల్వ చేసుకుని మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకోవడానికి, 90 రోజుల వరకు, పంట ఉత్పత్తులను మార్కెట్ యార్డులో గోడౌన్లలో నిలువ చేసుకోవచ్చని, పంట విలువలో 75% అమౌంట్ను సున్నా వడ్డీతో రైతులకు మంజూరు చేస్తారని అన్నారు. రైతులకు పుంత రోడ్లు, లింకు రోడ్ల నిర్మాణాలు కోసం, మార్కెట్ యార్డు కార్యాలయంలో సంప్రదించాల నీ గోపాలపురం మార్కెట్ కమిటీ సూపర్వైజర్ కొండలరావు తెలిపారు. సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను, రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రతి రైతు కుటుంబ అవసరాలకు ఎకరం పొలంలో ఎటువంటి రసాయనాలు పురుగుమందులు వాడనటువంటి పంటలను పండించుకోవాలని, శిక్షణను ఉచితంగా ఇస్తామన్నారు. కషాయాలు మిశ్రమాల తయారీలోఇస్తామని, రైతులు ఆదాయంతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు ఇళ్ల శ్రీరామమూర్తి, మడిచర్ల ప్రసాదు మరియు రైతులు వ్యవసాయ, ఉద్యాన సిబ్బంది కె.వివేక్,ఏ. నవీన్ జే ఉషారామేశ్వరి, బి. నాగమణి పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారు

**మణుగూరు అక్టోబర్ 08 సూర్య న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో గల శ్రీ రామాలయ దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నిత్యం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుం టున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆరో రోజైన నిజ ఆశ్వయుజ సుద్ధ షష్టి మంగళవారం శ్రీ మహాలక్ష్మిదేవి అలంకారంలో భాగంగా రూ. 500, రూ.200, రూ.50, రూ.10 కరెన్సీ నోట్లు మొత్తం లక్ష రూపాయలతో అర్చకులు బాలాజీ అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం గావించారు. ఈ రోజు అమ్మవారిని లక్ష్మీ అష్టోత్తర శతనామావళి, లక్ష్మీ అష్టకంతో భక్తులు పూజిస్తే .. విశేష ఫలితాలు ఉంటాయని అర్చకులు బాలాజీ తెలిపారు. భవాని మాలలు ధరించిన మాలదారులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలందుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



భారతీయ జనతా పార్టీ సదస్యత అభియాన్

# సభ్యత్వ నమోదు కార్యక్రమం

**రాజమహేంద్రవరం రూరల్ అక్టోబర్ 08సూర్య న్యూస్:** భారతీయ జనతా యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ కృష్ణ ధవళేశ్వరం బస్ స్టాండ్ సెంటర్ దగ్గర బీజేపీ యువ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ సాజిద్ ఆద్వర్యం లో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్నారు. యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ కృష్ణ మాట్లాడుతూ మనదేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ఆశీర్వాదం తో మూడుసార్లు ప్రధాని అయ్యారు, అదేవిధంగా గా దేశ ప్రజలు ఎన్డీయే ప్రభుత్వం ని విశ్వసిసస్తున్నారు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయి, ప్రపంచంలో అతి పెద్ద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ నీ ప్రజలు , యువత కూడా పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి చాలా ఆసక్తి చూపుతున్నారు అని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల వెంకట్రావు , బీజేపీ యువ మొర్చ రాష్ట్ర కార్యదర్శిలు కందుకూరి మనోజ్ బాబు, చిన్నారి, బీజేపీ రాజమండ్రి రూరల్ అసెంబ్లీ కో కన్వీనర్ యనపు ఏసు, బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు ఎన్ బి ఆచారి, బీజేపీ 4 మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యదర్శి డాక్టర్ కొండలరావు, మండల ప్రధాన కార్యదర్శి కుబేర్ రావు, ఓబీసీ మోర్చ జిల్లా కార్దర్శి మట్ట నాగ బాబు, కడియం యువమోర్చ అధ్యక్షులు పాఠం శెట్టి రాజేష్, మైనారిటీ మోర్చ మండల అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్ బీజేపీ సీనియర్ నాయకులు ఒంటెద్దు స్వామి, కర్రి నాగిరెడ్డి, మజ్జి సాయి, చేస్ మాస్టర్ సుబ్రహ్మణ్యం, సూరిబాబు, నాగేశ్వర్ రావు, రామరావు, మొర్చ నాయకులు పాల్గొన్నారు.





## దేవరగట్టు బన్నీ ఉత్సవంలో భాగంగా పోలీసుల కవాతు

**హొలగుంద అక్టోబర్ 08 సూర్య న్యూస్:** రాష్ట్రంలో ఎంతో విశిష్టత కలిగిన కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండలంలోని నెరనికి దేవరగట్టు లో వెలసిన శ్రీ మాల సహిత మల్లేశ్వర స్వామి దసరా బన్నీ ఉత్సవాల నేపథ్యంలో ఆలూరు సిఐ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసుల కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించి కవాతును నిర్వహించారు. గ్రామ కొండల్లో దాడులు నిర్వహించి అదే గ్రామానికి చెందిన బోయ రవి ,హొసల్లి శ్రీరాములు నెరనికి గ్రామ కొండలలో అక్రమంగా నిలువ ఉంచిన 150 లీటర్ల నాటు సారాను స్వాధీనం పరుచుకొని, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ సందర్భంగా ఆలూరు సిఐ శ్రీనివాస్ నాయక్, హొళగుంద ఎస్ఐ బాల నరసింహులు మాట్లాడుతూ దసరా బన్నీ ఉత్సవాల నేపథ్యంలో అక్రమంగా నాటుసారా కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించి దాడులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.






మహాలక్ష్మి దేవి అలంకారంలో

# శ్రీ విజయ చౌడేశ్వరి దేవి

**తాడిపత్రి అక్టోబర్ 08సూర్య న్యూస్** పట్టణం లోని ఎల్లనూరు రోడ్డు వాటర్ ట్యాంక్ వద్ద దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విజయ చౌడేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటు న్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆరో రోజైన నిజ ఆశ్వయుజ సుద్ధ షష్ఠి (మంగళవారం) నాడు కనకదుర్గమ్మ శ్రీమహాలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారిని లక్ష్మీ అష్టోత్తర శతనామావళి, లక్ష్మీ అష్టకంతో భక్తులు పూజిస్తే విశేష ఫలితాలు ఉంటాయని శాస్త్ర పండితులు చెబుతుంటారు. ఈ ఓం శ్రీ మహాలక్ష్మీ దేవియే నమః అని మంత్రం చదివినా చాలు అమ్మవారు అనుగ్రహిస్తారని భక్తుల నమ్మకం అని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి కార్యకర్తలు,ఆలయ పూజారులు పాల్గొన్నారు.





కిన్నెరసాని సందర్శనకు వచ్చే పర్యాటకులకు...

# ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 08 సూర్య న్యూస్** కిన్నెరసాని ప్రాజెక్ట్ పర్యాటనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కిన్నెరసాని ప్రాజెక్ట్ పార్క్ అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు పార్క్ నందు చేయవలసిన అభివృద్ధి పనులు,పర్యాటకులకు కల్పించాల్సిన సౌకర్యాలు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో భాగంగా ఆయన పార్క్ నందు పిల్లలు ఆడుకోవడానికి జారుడు బండ, వెదురుతో నీడ సౌకర్యం, పర్సనల్ బోటింగ్, మరుగుదొడ్ల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని, పర్యాటకులు భోజనాలు చేయడానికి వీలుగా కోతులు ఇబ్బంది లేకుండా షెడ్లు చుట్టూ మెస్ ఏర్పాటు చేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాల ద్వారా క్యాంటీన్ ఏర్పాటుచేసి తక్కువ ఖర్చుతో తినుబండారాలు, టిఫిన్లు మరియు భోజనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రాజెక్టు పర్యటనకు వచ్చే పర్యాటకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదతీరేలా వెలగా మారేడు కరక్కాయ అల్లనేరేడు బంక నక్కేరు తాండ్ర వంటి మొక్కలను వరుస క్రమంలో నాటించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పెరుకులేషన్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు కావలసిన ప్రతిపాదనలు వారం రోజుల్లో పంపించాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి వివేక్ ,ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీ ఓ నారాయణ, ఏ ఈ సురేష్, బీట్ ఆఫీసర్ రాములు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు నైపుణ్యాలు అవసరం

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 08 సూర్య న్యూస్** విద్యార్థులకు చదువులతో పాటు నైపుణ్యలు ఎంతో అవసరం అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుంధర



పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీకేఎస్ జెడ్పీ హైస్కూల్కు చెందిన విద్యార్థులకు నగరంలోని ఐటీఐ కళాశాలలో వృత్తి శిక్షణలో భాగంగా సెల్ఫోన్, కంప్యూటర్ రిపేరిలో ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ బాలికలతో పాటు బాలురుకు జీవనోధులకు సంబందించిన శిక్షణ ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి వృత్తి శిక్షణలో బీకేఎస్ జెడ్పీ హైస్కూల్కు చెందిన 25 మంది ఉన్నారన్నారు. వృత్తి శిక్షణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. చదువు పూర్తి అయిన తరువాత ఈ శిక్షణలు జీవనోపాదులకు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. విద్యార్థులు పారిశ్రామికంగా ఎదగాలన్నారు. టెక్నాలజీ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ రవూఫ్, సమగ్య శిక్ష ఏపీసీ నాగరాజు, ఒకేషనల్ కోఆర్డినేటర్ మధు, మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# 20 సెంట్ల స్థలంలోనే ఇంత లాభామా...?

### అమెరికా ప్రతినిధులను ఔరా అనిపించిన పల్నాడు మహిళలు

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 08సూర్య న్యూస్** ఏపీ మహిళలు అమెరికా ప్రతినిధులనే అబ్బురపరిచారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా మహిళల ప్రతిభ చూసి అమెరికా



ప్రతినిధులే ఫిదా అయ్యారు. ప్రకృతి సేద్యంలో పల్నాడు స్వయం సహాయక సంఘాల పనితీరును పరిశీలించిన అమెరికా బృందం.. ఆశ్చర్యపోయింది. అమెరికాలోని ప్రొడ్యూసర్స్ ట్రస్ట్, పెగాసస్ కేపిటల్ అడ్వైజర్‌కు చెందిన ప్రతినిధులు ఆదివారం పల్నాడు జిల్లాలో పర్యటించారు. పల్నాడు జిల్లాలో అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయం పద్ధతులను పరిశీలించారు. అక్కడి స్వయం సహాయక సంఘాల మహిళలు అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయం పద్ధతులు, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కోణం తెలుసుకుని అమెరికా బృందం ఆశ్చర్యపోయింది.మరోవైపు ప్రకృతి వ్యవసాయంలో రైతులు అనుసరిస్తున్న పద్ధతులు, దీని నుంచి వస్తున్న లాభాలు, ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుని అమెరికా బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. 20 సెంట్ల స్థలంలో నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకూ సంపాదిస్తున్న వైనం తెలుసుకుని ఆశ్యర్యానికి లోనైంది. ఇంత తక్కువ స్థలంలోనే జీవ వైవిద్యానికి ప్రాధాన్యం ఇస్తూ, సహజ పద్ధతుల్లో సాగు వారిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు అధికారులు అమెరికా బృందానికి నేచురల్ ఫార్మింగ్ విధానాల గురించి సమగ్రంగా వివరించారు. సేంద్రీయ సాగులో ఉపయోగించే బీజామృతం, ద్రవ జీవామృతం, నీమాస్త్రం వంటివాటిని పరిశీలించారు, రైతులకు, పర్యావరణానికి, నేల ఆరోగ్యానికి అవి కలిగించే ప్రయోజనాలు తెలుసుకున్నారు.ఇక అమెరికా ప్రతినిధులకు అరటి, కొబ్బరి, బొప్పాయి, జామ, బంతిపూలు, ఆకు కూరలు, కూరగాయలు, దుంపలతో పాటుగా అంతర పంటల ద్వారా తాము ఎలా ఆదాయాన్ని పొంద గలుగుతున్నామనేదీ రైతులు వారికి వివరించారు. నాగిరెడ్డిపాలెం గ్రామంలో పర్యటించిన బృందం నేచురల్ ఫార్మింగ్ ప్రొడక్ట్స్ సెంటర్ సందర్శించింది. అక్కడ ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలతో ముచ్చటించింది. అలాగే వివిధ రకాల అంతర పంటల సాగు, క్లస్టర్ బీన్స్, పెర్ల్ మిల్లెట్, బెండ, మునగ, పచ్చిమిర్చి సాగులను పరిశీలించారు, మరోవైపు ఏపీలో అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ గుర్తింపు కూడా లభించిన సంగతి తెలిసిందే. ఇటీవలే ప్రతిష్ఠాత్మక గుల్బెంకియన్ అవార్డు ఏపీ సమాఖ్య ప్రకృతి వ్యవసాయానికి వరించింది. పోర్చుగల్‌లోని లిస్బన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏపీ రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి.విజయ్‌కుమార్, మహిళా రైతు నాగేంద్రమ్మ నెట్టం ఈ పురస్కారాన్ని అందుకున్నారు. 117 దేశాల నుంచి వచ్చిన 181 నామినేషన్లతో పోటీపడి ఏపీసీఎన్ఎఫ్ ఈ గుల్బెంకియన్ అవార్డు దక్కించుకుంది.

### ప్రతి వ్యక్తి నిరభ్యంతరంగా నిర్భయంగా

# దరఖాస్తు చేసుకోవచ్చు

### ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి

**రుద్రవరం అక్టోబర్ 08 సూర్య న్యూస్** ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం విధానంలో టెండర్ వేసేందుకు ప్రతి వ్యక్తి నిరభ్యంతరంగా నిర్భయంగా దరఖాస్తు



చేసుకోవచ్చని ఎక్సైజ్ శాఖ సీఐ కృష్ణమూర్తి అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి ఎన్ని మద్యం షాపులకైనా ఎక్కడి నుంచైనా ఆన్లైన్లో కానీ, ఆఫ్లైన్లో కానీ రెండు లక్షల రూపాయల రుసుము చెల్లించి ఈనెల తొమ్మిదవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు భయపడకుండా, అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి డిపాజిట్ చెల్లించవచ్చన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో 19 మద్యం షాపులకు అనుమతి రాగా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ లో4,రూరల్ 2, గోస్పాడు 3, రుద్రవరం 3 చాగలమర్రి 3, సిరివల్ల 4 ,నూతన మద్యం షాపులకు గాను టెండర్ల లో పాల్గొనేందుకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ డిప్పు ద్వారా అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రుద్రవరం ఎస్సై వరప్రసాద్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్లు నాగేంద్ర, షరీబ్ ఉన్నారు.

# రెండు గ్రామాలలో పొలం పిలుస్తుంది

**రుద్రవరం అక్టోబర్ 08 సూర్య న్యూస్** మండలంలోని పేరూరు చిన్నకంబలూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మండల




వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ తెలిపారు.మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులు సాగుచేసిన పత్తి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటలో రైతులు పాటించవలసిన పద్ధతులను సూచనలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు, రైతు సేవ కేంద్ర%శీ% సిబ్బంది ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

### ఫ్లెక్సీ మరియు పోస్టర్ ఫ్రీ సిటీగా....

# జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 08 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం యొక్క పరిశుభ్రత మరియు సౌందర్యాన్ని కాపాడే ప్రయత్నంలో అన్ని అనధికార ఫ్లెక్స్ బోర్డులు మరియు పోస్టర్లు తొలగింపునకు శ్రీకారం చుట్టామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ఈనెల 13వ తారీకు లోపు మునిసిపల్ పరిమితుల్లో ఏదైనా అనధికార ఫ్లెక్స్ బోర్డులు, బ్యానర్లు లేదా హోర్డింగ్‌లను స్వచ్ఛందంగా తొలగించాలని ఏర్పాటు చేసిన వారు తొలగించనిచో 14 అక్టోబర్ 2024 నుండి వాటిని తొలగించడానికి మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు.ఈ డిజిటల్ యుగంలో సోషల్ మీడియా అనేది ప్రచారానికి అత్యంత ప్రభావవంతమైన మరియు విస్తృతంగా ఉపయోగించే వేదిక. ప్రతి ఒక్కరూ తమ ప్రచార కార్యకలాపాలను ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లకు మార్చాలని మున్సిపల్ పరిధిలో గోడలపై ఎలాంటి బ్యానర్లు, పోస్టర్లు అతికించరాదు అని ఆయన కోరారు. మున్సిపల్ మినిస్టర్ శ్రీ నారాయణ ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తం కూడా పోస్టర్ ఫ్రీగా ఉండాలని మంచి ఉద్దేశంతో




ఇలా చేస్తున్నామని ఏ రాజకీయ పార్టీ వారైనా సరే ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే 48 గంటల్లో వారికి వారే తొలగించాలని దాదాపు పోస్టర్లు అన్నీ కూడా సోషల్ మీడియాలో మాత్రమే కనిపించే విధంగా రాజకీయ పార్టీ నాయకులందరూ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.వ్యాపార సముదాయాల వారు కూడా పోస్టర్లు సోషల్ మీడియా వరకే పరిమితం చేయాలని పిలుపునిచ్చారు ఇప్పటికే గౌరవ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ కి ఈవిషయం తెలియజేయడమైనదని,వారు పట్టణాన్నిపరిశుభ్రంగాప్రజలుకు ఇబ్బందులు కలగకుండా చూసుకునేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారని తెలిపారు.మున్సిపాలిటీలో అనధికార ఫ్లెక్స్ బోర్డులకు అనుమతి ఉండదు. పట్టణం యొక్క అభివృద్ధి మరియు సౌందర్య ప్రమాణాలకు దోహదపడే, పరిశుభ్రమైన మరియు క్రమమైన వాతావరణాన్ని నిర్ధారించడానికి ఇది అమలులో ఉంటుంది. జగ్గయ్యపేట భవిష్యత్తుకు మేలు చేసే ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు మరియు సంస్థలు సహకరించ వలసిందిగా కోరుతున్నాము అని జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. మన పట్టణాన్ని పరిశుభ్రంగా పచ్చగా దృశ్యమానంగా ఉంచేందుకు కలిసి పనిచేద్దాం అని పిలుపునిచ్చారు.

### అక్టోబర్ 16 వ తేదిన కౌతాళం మండలం మరళిలో

# ఇసుక ఓపెన్ రీచ్ ను ప్రారంభించాలి

**మరిన్ని ఇసుక రీచులు ప్రారంభించేందుకు పరిశీలన జరపాలి**

**అక్రమంగా ఇసుకను తరలించకుండా టాస్కోర్స్ అధికారులు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 08 సూర్య న్యూస్** అక్టోబర్ 16 వ తేదిన కౌతాళం మండలం మరళిలో ఇసుక ఓపెన్ రీచ్ ను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను



ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 16వ తేదీ నుండి మరళి ఇసుక రీచ్ ఆపరేషన్ లోకి రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. ఈనెల 10వ తేదీ కి టెండర్ టైం ముగుస్తుందని, తదుపరి బిడ్డర్లను ఎంపిక చేసి, 16 వ తేదీ కి రీచ్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని గనులు శాఖ డీడిని ఆదేశించారు.. ప్రజలకు ఇసుక సులభంగా అందించేందుకు వీలుగా, జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఇసుక లభ్యత ప్రదేశాలు ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని కలెక్టర్ ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ ఆర్డబ్ల్యూఎస్, మైనింగ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పనులకు ప్రాధాన్యతను ఇస్తూ ఇసుకను కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.అక్రమంగా ఇసుకను తరలించకుండా టాస్కోర్స్ అధికారులు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, గనుల శాఖ డిడి రవిచంద్, కర్నూలు ఆర్డీఓ సందీప్, డిఎస్పీ బాబు ప్రసాద్, ఆర్డబ్లూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, డిపిఓ భాస్కర్, డిటిసి శాంతకుమారి, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల బొలెరో వాహనం బోల్తా

**పలువురికి గాయాలు - 3 పరిస్థితి విషమం**








**కర్నూలు బ్యూరో అక్టోబర్ 08 సూర్య న్యూస్:** వ్యవసాయ పనుల నిమిత్తం మంగళవారం ఉదయం బళ్లారి జిల్లా మోకా గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఆలూరు ఆస్పరి మండలాలకు పత్తి విడిపించేందుకు వెళు తుండగా కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం పరిధిలోని ఎర్రగుడి గ్రామ సమీపాన వాహనం టైరు పేలి బొలెరో వాహనం బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆటోలో ఉన్న కూలీలు ముగ్గురి పరిస్థితి విషమంగా మారింది. అలాగే పలువురికి గాయాలయ్యాయి.సదరు కూలీలు ప్రతిరోజూ పత్తి పొలాలకు కూలీ పనికి వెళ్లేవారని, అయితే రూ రోజువారి కూలీ నిమిత్తం వెళ్లే వారికి ఉన్నట్టుండి ఈ విధంగా బొలెరో వాహనం బోల్తా పడటంతో వాహనంలోనే పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అయితే వాహనంలో అధిక బరువు ఉండటంవల్ల ఈ సంఘటన జరిగిందని కూలీలు కూలీ పనికి వెళ్ళకముందే ఈ ఘటన చోటు చేసుకోవడంతో కూలీ పనికి వెళ్లాలంటేనే భయం భయంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్త పరిచారు.పరిస్థితి విషమంగా ఉన్నవారిలో ఒక బాలుడు, మరిద్దరు పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

### ఎగ్జిబిషన్ లో మున్సిపల్ గెజిట్ ప్రకారం కాకుండా

# అధిక రేట్లతో టికెట్లు విక్రయాలు

**ప్రొద్దుటూరు అక్టోబర్ 08 సూర్య న్యూస్ :** స్థానిక మునిసిపల్ 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మంగళవారం కమిషనర్ మల్లికార్జున కు వినతి పత్రం ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎగ్జిబిషన్ లో మున్సిపల్ గెజిట్ ప్రకారం కాకుండా అధిక రేట్లతో ప్రజల



నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. గెజిట్ లో పేర్కొన్న రేట్లను ఎగ్జిబిషన్ లో డిస్ ప్లే చేయాలని కోరారు. అదేవిధంగా గతంలో మున్సిపాలిటీకి బకాయి పడిన ఎగ్జిబిషన్ గుత్తేదారుల నుంచి ఆర్ ఆర్ యాక్టు ప్రకారం వసూలు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి తరపున అందుకు సహకరిస్తామని స్పష్టం చేశారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు అధిక ధరలకు విక్రయాలు త్వరగా ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ముస్లిం ఐక్యవేదిక నియోజక వర్గ అధ్యక్షులు గా కలిపి షంషోద్దీన్

**గోరంట్ల అక్టోబర్ 08 సూర్య న్యూస్** ముస్లిం ఐక్యవేదిక సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ అధ్యక్షులు గా గోరంట్ల మండలం మల్లాపల్లి గ్రామానికి చెందిన కలిపి షంషోద్దీన్ ను రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ వలి నియమించారు, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ వలి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ నూర్ కి అలాగే సంస్థ సభ్యులు అందరికి షంషోద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.



# యువకులను క్రీడలవైపు మల్లించాలి

### శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 08 సూర్య న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించడం జరిగింది. అనంతరం క్రీడాకారులతో కలసి వాలి బాల్ ఆడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో క్రీడలు అంతరించిపోతున్నాయి. ఇలాంటి శారీరక నైపుణ్యంతో పాటు మానసిక నైపుణ్యం పెంచే క్రీడలను యువకులకు నేర్పించాలి అన్నారు. యువకులు బలంగాను ఆరోగ్యంగాను ఉంటారు అని





అన్నారు.సామాజిక మాధ్యమాలకు బానిసలు అవుతున్న విద్యార్థులను ఇలాంటి క్రీడలపై తమ దృష్టిని మల్లించాలని తల్లి తండ్రులను,పాఠశాలలను కోరుతున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, క్రీడాకారులు, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం దేవి చౌక్ సెంటర్లో కనకదుర్గమ్మ వారి ఆలయంలో ఘనంగా చండీ హోమం

**ఆలయ సేవకులు ఆధ్వర్యంలో 30 లక్షల రూపాయల కరెన్సీనోట్ల అలంకరణ...అమ్మ వారికి 108 రకాల పిండి వంటలతో నైవేద్యం**

**తూర్పుగోదావరి /గోకవరం అక్టోబర్ 08 సూర్య న్యూస్:-**



స్థానిక దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం వద్ద దేవీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, కంబాల శ్రీనివాసరావు, శ్రీమతి పద్మావతిదేవి గంగారత్నం దంపతులు సోమవారం రాత్రి చండీహోమం భక్తి శ్రద్ధలు, నియమ నిష్ఠతో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలు, అష్టైశ్వర్య, భోగ భాగ్యాలతో ఆరోగ్యంగా ఉండాలని, లోక కల్యాణార్థం, విశేష కార్యసిద్ధి, సకలజనుల హితం కోసం, గ్రామం ఎప్పుడు పచ్చగా కళకళలాడుతూ, ఎటువంటి అనర్థాలు, ప్రకృతి



విపత్తులు జరగకుండా అమ్మవారు చల్లగా చూడాలని ఆలయ అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మచే చండీహోమం ఎంతో వైభవంగా నిర్వహించామని రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. అలాగే దేవీ నవరాత్రులు ఆరవ రోజు మంగళవారం రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు దంపతులు, కనకదుర్గమ్మ వారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవిచౌక్ కనకదుర్గ అమ్మవారి ఆలయ సేవకులు ఆధ్వర్యంలో 30 లక్షల రూపాయల కరెన్సీనోట్ల అలంకరణతో కనకదుర్గమ్మ



వారు శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే అమ్మ వారికి 108 రకాల పిండి వంటలతో నైవేద్యం సమర్పించి, అష్టోత్తర ప్రసాద నివేదన విశేషంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, అర్చకులు, భక్తులు, పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మహరాష్ట్రలోని ఈ గ్రామంలో దసరా రోజు
# రావణుడిని దేవుడిగా పూజిస్తారు



**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 08సూర్య న్యూస్** మహరాష్ట్రలోని ఈ గ్రామంలో దసరా రోజు రావణుడిని దేవుడిగా పూజిస్తారు.దసరా రోజు భారత్‌లో రావణాసురుడి బొమ్మల్ని దగ్ధం చేస్తుంటారు.కానీ మహ రాష్ట్రలోని అకోలా జిల్లా సంగోలా గ్రామంలో మాత్రం దసరా నాడు దశకంఠుడి నిలువెత్తు రూపాల్ని చేసి, ప్రజలు అందరూ మంగళ హారతులతో ఒక దగ్గర చేరి దశముఖుడిని పూజిస్తారు.ఈ ఆనవాయితీ 300 ఏళ్లుగా కొనసాగుతోంది.అంతేకాదు, ఆ ఊరి మధ్యలో నల్లరాయితో చేసిన పెద్ద రావణుడి విగ్రహం కూడా ఉంది.

## సనాతన ధర్మ పరిరక్షకుడిగా
# జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

### హిందూ ధర్మ పరిరక్షణకు సిద్ధం కావాలి
### పవన్‌కళ్యాణ్‌పై విమర్శలు సిగ్గు చేటు
### జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర- కో కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట అక్టోబర్ 08సూర్య న్యూస్** : సనాతన ధర్మ పరిరక్షకుడిగా గతంలో ఎవరు చేయని సాహసాన్ని డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేశారని, దాన్ని హర్షించి, స్వాగతించాల్సింది పోయి విమర్శలకు దిగడం సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర- కో



కన్వీనర్ పెంటేల బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ సనాతన ధర్మం అంటే, హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవడం.. అలాగని, అన్యమతాలను ద్వేషించడం సనాతన ధర్మం తాలూకు ఉద్దేశం కానే కాదని. పవన్ కళ్యాణ్ తిరుపతిలో వారాహి సభ ద్వారా, వారాహి డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. . అందులో ప్రతి అంశమూ సనాతన ధర్మం చుట్టూనే ప్రస్తావించబడిందని, . సనాతన ధర్మ పరిరక్షణకు ఇంతకంటే మంచి డిక్లరేషన్, దేశంలో ఇంకెవరూ చూపించలేరని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరివరకు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా ఇంతవరుకు పవన్ కళ్యాణ్ మాదిరిగా గొంతెత్తి ప్రశించలేదని , సనాతన ధర్మ పరిరక్షకుడిగా గతంలో ఎవరు చేయని సాహసాన్ని పవన్ కళ్యాణ్ చేశారని వెల్లడించారు. సనాతన ధర్మం పట్ల దేశంలో అనుసరిస్తున్న అణచివేత వైఖరి ఉందని, అందుకే, సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కోసం పవన్ కళ్యాణ్ ప్రశ్నించారని పేర్కొన్నారు.దీన్ని రాజకీయం చేస్తున్నారని, పవన్ కళ్యాణ్‌పై విమర్శలు ఎక్కుపెడుతున్నారని వెల్లడించారు. రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర్నుంచి, డిప్యూటీ సీఎం అయ్యేవరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద ఎన్నెన్నో విమర్శలు.. ఏవేవో జుగుప్సాకరమైన వ్యాఖ్యలు.. అన్నిటినీ, ఆయన తట్టుకుని నిలబడ్డారని గుర్తు చేశారు. ఓ ముఖ్యమంత్రి సిగ్గూ ఎగ్గూ లేకుండా బహిరంగ సభల్లో, పవన్ కళ్యాణ వ్యక్తిగత జీవితంపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం చూశామని గుర్తు చేశారు. అయినా పవన్ కళ్యాణ్ వెనకంజ వేయలేదని, నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిలబడతారని వెల్లడించారు. సనాతన ధర్మంపై జరిగిన, జరుగుతున్న రాజకీయ దాడిని కూడా పవన్ కళ్యాణ్ పేర్కొన్నారని గుర్తు చేశారు. విమర్శలు మాని మేధావులు అనుకుంటున్న వారు పవన్ కళ్యాణ్ పేర్కొన్న అంశాలపై నిర్మాణాత్మక చర్చ జరగాలని, సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలని కోరారు.

## ఆర్యోగ్యకరమైన జీవితానికి రక్షణ సూత్రాలు




**కర్నూలు అక్టోబర్ 08 సూర్య న్యూస్** ఆర్యోగ్యకరమైన జీవితానికి మంచి సూత్రాలు అలవాట్లు నేర్చు కోవలని అవే రక్షణ గా ఉంటయని డా సోని సుసాన్ అభిప్రాయపడ్డారు , స్థానిక కాల్స్ హై స్కూల్ లో చిల్డ్రన్స్ క్యాంప్ రెండవ రోజు చైల్డ ఫెలో షిప్ ఆఫ్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 13వ చిల్డ్రన్స్ గుడ్ న్యూస్ క్యాంప్ రెండవ రోజున డాక్టర్ సోనీ సుసను బాలికలకు ఆరోగ్యకరమైన జీవితానికి తీసుకోవలసిన ఆరోగ్య సూత్రాలను పవర్ పాయింట్ ద్వారా దృశ్య రూపకంగా వివరించారు నేడు మానవుడు ఫాస్ట్ ఫుడ్ కు జంక్ ఫుడ్ కు అలవాటు తమ ఆరోగ్యాలనుపాడు చేసుకో చేసుకుని రోగాల బారిన పడుచున్నారు అని వీటి కన్నీటికి దూరంగా ఉండి పోషక పదార్థాల తో కూడిన బలవర్ధకమైన ఆహారము తీసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని అన్నారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఆర్ ఈ అనిల్ నాథ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, సీ ఈ ఎఫ్ డైరెక్టర్ ప్రభుదాస్, లతాదాస్ కమిటీ సభ్యులు సుధీర్ స్టెల్లా ప్పాల్ బెంజమిన్ తదితరులు పాల్గొన్నారు.

## హంస వాహనంపై స్వామిఅమ్మవార్ల విహారం







**శ్రీశైలం(దేవస్థానం) అక్టోబర్ 08 సూర్య న్యూస్** దసరా మహోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన అమ్మవారికి ప్రాతఃకాల పూజలు, విశేషకుంకు మార్చనలు, నవావరణార్చనలు, జపాను ష్ఠానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్ఠానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి. అదేవిధంగా రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి. అదేవిధంగా మంగళవారం సాయంత్రం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీ హోమం జరిపించబడ్డాయి.మంగళవారం రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు జరిగాయి.

**కుమారీ పూజ:-** దసరామహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారీ పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం

**కాత్యాయని అలంకారం:-** ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని కాత్యాయని స్వరూపంలో అలంకరింపజేయడం నవదుర్గలలో ఆరవ రూపమైన ఈ దేవి చతుర్భుజాలను కలిగి ఉండి, కుడివైపున అభయ హస్తాన్ని, వరదముద్రను, ఎడమవైపున పద్మాన్ని, ఖడ్గాన్ని ధరించి ఉంటుంది. కాత్యాయనిదేవిని ఆరాధించడం వల్ల రోగ, శోక, భయాలను తొలగించుకోవచ్చునని చెప్పబడింది. ఇంకా శ్రీ కృష్ణుని భర్తగా పొందేందుకు గోపికలు ఈ అమ్మవారినే పూజించారట.కాత్యాయని ఆరాధన వల్ల జన్మజన్మల పాపాలన్నీ కూడా హరింపబడుతాయంటారు.

**హంస వాహనసేవ:-** ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా హంసవాహనసేవ జరిపించారు.ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, హంస వాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేశారు.

**పుష్పపల్లకీ సేవ:-** దసరా మహోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి శ్రీస్వామి అమ్మవార్లకు పుష్పపల్లకీసేవ జరిపించారు.ఈ సేవలో వివిధపుష్పాలతో అలంకరించబడిన పుష్పపల్లకి మేళతాళాలతో శ్రీ స్వామిఅమ్మవార్లను తోడ్కొని వచ్చి పుష్పపల్లకిలో ఊరేగింపు చేయడం జరిగింది. కాగా ఈ విశేషసేవలో ఎర్రబంతి, పసుపు బంతి, తెల్లచేమంతి, పసుపు చేమంతి, కనకాంబరాలు, డచ్ రోస్, అశోక పత్రాల మాల, కాగడాలు, గ్లాడియేలస్, అస్పెర్ గ్రాస్, జబ్రా, కార్నేషన్, ఆర్కిడ్స్, నందివర్ధనం, గరుడవర్ధనం మొదలైన పలు రకాల పుష్పాలను వినియోగించడం జరిగింది.

# రాజమండ్రి రైతు బజార్లలో కేజీ టమాటా 50

### కర్నూలు ఉల్లి 35, మహారాష్ట్ర ఉల్లి 50 లకు అందుబాటు
### వినియోగదారులకి అందుబాటులో కూరగాయలు ఉండేలా పర్యవేక్షణ అవసరం ...జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 08సూర్య న్యూస్:** ప్రజలకు నిత్యవసర వస్తువులు, కూరగాయలు అందుబాటులో ఉండేలాగా అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో కూరగాయల ధరలు అధికంగా ఉన్నాయని వాటిని నియంత్రించేందుకు అధికారులు ప్రత్యేక కార్యాలయం అన్న రూపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతు బజార్లలో సబ్సిడీపై టమాటా, ఉల్లిపాయలను అందుబాటులోకి ఉంచామన్నారు. వినియోగ దారులకు ఇతర కూరగాయలు ఆకుకూరలు కూడా సరసమైన ధరలకు అందుబాటులో వచ్చేందుకు ధరల నియంత్రణ కమిటీ సభ్యులు చర్యలు చేపట్టాల్సిందన్నారు. ప్రజలు రైతు బజార్లలో కూరగాయలను కొనుగోలు చేయాలని ఆయన



విజ్ఞప్తి చేశారు. పౌరసరఫరాల సంబంధించి నిత్యవసర సరుకులు పంపిణీ చేసే వాహనాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలని రైతుబజార్లలోనే కూరగాయలు కొనుగోలు చేసే లాగా ప్రచారం చేపట్టాలని కోరారు. జిల్లాలోని రైతు బజార్లలో కేజీ టమాటా రూ.50, కర్నూలు ఉల్లి రూ.35, మహారాష్ట్ర ఉల్లి రూ 50 లకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. డిమాండ్ అనుసరించి దిగుబడి ఉన్న ప్రాంతాల్లో నుంచి కూరగాయలను సేకరించి రైతు బజార్లో ప్రజలకు అందుబాటులో ఉంచేలాగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పండుగ సందర్భంగా ధరలను నియంత్రించేందుకు ప్రత్యేక విజిలెన్స్ పెట్టాల్సి ఉందన్నారు. రేషన్ సరుకులు పంపిణీ చేసే వాహనాలు , చెత్త సేకరణ వాహనాల ద్వారా టమాటా, ఉల్లిపాయలను ధరల వివరాలు పై మైక్ ద్వారా ప్రచారం చెయ్యాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం సునీల్ వినయ్, జిల్లా పౌర సరఫరాల అధికారి జేబీఎస్ఎన్ ప్రసాదరావు, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి శ్యాముల్ రాజ్, రైతు బజార్లో ఎస్టేట్ ఆఫీసర్లు, అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా మహిళా రక్షక్ టీం

### ప్రారంభించిన కొన్ని రోజుల్లోనే మన్ననలను పొందుతున్న మహిళా రక్షక్ టీం


**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 08 సూర్య న్యూస్:** సిటీలోగత రాత్రి నలుగురు మైనర్ బాలికలు రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ లో అనుమానాస్పదంగా తిరుగుతూ



ఉండగా, పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మహిళా రక్ష టీం గమనించి, వారిని ఆపి ఎక్కడికి వెళుతున్నారని అడిగితే పొంతన లేని సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చి మరలా అడుగగా, వారు మేము ఇన్స్టాగ్రామ్ లో ఫ్రెండ్స్ అని, ఇంట్లో చెప్పకుండా వచ్చామని సమాధానం చెప్పినారు. దీనితో వారి తల్లిదండ్రులను పిలిపించి నలుగురు బాలికలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వారి తల్లిదండ్రులకు క్షేమంగా అప్ప చెప్పడం జరిగిందని ఇన్స్పెక్టర్ మహిళా పోలీస్ స్టేషన్ కే. మంగాదేవి తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ ప్రారంభించిన కొన్ని రోజుల్లోనే గుడ్ అండ్ ఎఫెక్టివ్ వర్క్ చేస్తూ అందరి మన్ననలను పొందుతున్న తూర్పుగోదావరి జిల్లా మహిళా రక్షక్ టీం ను ప్రత్యేకంగా అభినందించినారు.

## నూతన ఆర్డీవోను కలిసిన కావలి మాజీ ఎమ్మెల్యే

**కావలి అక్టోబర్ 08 సూర్య న్యూస్** సాధారణ బదిలీలో భాగంగా కావలి రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఎం.వంశీకృష్ణ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే..ఈ విషయం




తెలుసుకున్న కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మంగళవారం కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. వంశీకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిశారు.కావలిలో పలు సమస్యలపై ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. అలాగే కావలి అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని కోరునట్లు చెప్పారు.ఆయనతో పాటు కావలి నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపి నాయకులు ఉన్నారు కుందుర్తి శ్రీనివాసులు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

### ఆరవ రోజు మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు
### అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కమ్మం విజయరామి రెడ్డి
### ఉభయం నిర్వహించిన చల్లా కుటుంబ సభ్యులు ప్రసాద్ దంపతులు

**దుత్తలూరు అక్టోబర్ 08 సూర్య న్యూస్** మండల కేంద్రమైన దుత్తలూరు మెయిన్ గుంత బజార్ లో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు గత వారం రోజులుగా జరుగుతున్న నేపథ్యంలో



ఆరవ రోజు అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండలం లోని టిడిపి నాయకులు ఆయనని ఘనంగా సన్మానించారు.అనంతరం చల్లా ప్రసాద్ దంపతులు మాట్లాడుతూ, ఉత్సవాలకు విచ్చేసిన వారికి అలాగే గ్రామంలోని ప్రతి ఒక్కరికి అమ్మవారి కాపుదల ఎల్లవేళలా ఉంటుందని అమ్మవారి దయవల్ల రానున్న రోజుల్లో గ్రామంలోని ప్రతి ఒక్కరు అభివృద్ధి చెంది సుఖ సంతోషాలతో ఉంటారని తెలియజేశారు. నవరాత్రులు 9 రోజులలో అమ్మవారిని అలాగే గుంత బజార్ లోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కి నైవేద్యాలుసమర్పించుకున్నారు. అదేవిదంగా ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. నవరాత్రులు 9 రోజులలో, అమ్మవారిని ఒకొక రోజు ఒక అవతారంతో అలకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మండలం లోని ప్రతి ఒక్కరు శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని దుర్గదేవి ఆశీస్సులు పొందాలని తెలిపారు. అదేవిధంగా అమ్మవారికి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించి, అనంతరం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి


**పామిడి అక్టోబర్ 08 సూర్య న్యూస్** మండల పరిధిలో ఉన్నటువంటి ఓబులాపురం గ్రామంలో విలిసినటువంటి పెద్దమ్మతల్లి ఆలయంలో నవరాత్రుల సందర్భంగా నవరాత్రి తొమ్మిది రోజులు అమ్మవారిని రోజు ఒక అలంకరణ చేస్తూ ఉండటం ఆలువాయితీగా వస్తుంది అందులో భాగంగానే మంగళవారం అన్నపూర్ణ దేవిగా పెద్దమ్మతల్లిని అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తాదులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న వారు ప్రతి ఒక్క భక్తుని కోరికలు నెరవేరుతాయి అని భక్తుల విశ్వాసమైన నమ్మకం అని భక్తాదులు తెలియజేశారు.



ఎందుకంటే ఈ నవరాత్రుల్లో అమ్మవారికి మహా ప్రీతి మైన రోజులు గనుక ఎటువంటి కష్టాలు ఉన్న ప్రతి ఒక్క హిందువు ఈ నవరాత్రుల అమ్మవారిని దర్శించుకుంటే వారి కుటుంబాలు సంతోషంగా ఉంటాయని భక్తులు విశ్వాస నమ్మకమని తెలియజేశారు.

## లేపాక్షిగ్రామం నే తన గుప్పెట్లో పెట్టుకున్న
# జటాయు తీన్ పార్క్ బినామీ కాంట్రాక్టర్

**హిందూపురం అక్టోబర్ 08 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి గ్రామంనే జటాయుథీన్ పార్క్ బినామీ కాంట్రాక్టర్ గుప్పెట్లో పెట్టుకున్నారని పలువురు లేపాక్షి వాసులు బహిరంగంగా విమర్శిస్తున్నారు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా పాపనాశేశ్వర రఘునాథ






ఆలయానికి తూర్పుముఖమున 2018లో జటాయుతీన్ పార్క్ వెలసినది అప్పటినుంచి ఇప్పటివరకు ఈ బినామీ కాంట్రాక్టర్ కి అడ్డు అదుపు లేకుండా విచ్చలివిడిగా యాత్రికుల నుండి ముక్కు పిండి అధిక పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నాడు గత సంవత్సరం తీన్ పార్క్ వేలంపాట నిర్వహించడం జరిగింది వేలంపాట నిర్వహించినప్పుడు కాంట్రాక్టర్ ద్వారా అగ్రిమెంట్ రాయించుకోవడం జరిగింది జటాయితీన్ పార్క్ ను నేను తప్ప ఇతరులకు లీజుకు ఇవ్వనని కాంట్రాక్టర్ ఒప్పుకోవడం జరిగింది అయితే నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్ కాకుండా వేరే వ్యక్తి కి జటాయు తీన్ పార్కుఅప్పచెప్పడం జరిగింది ఆనాటి నుండి ఇతని పేత్తనం ఎక్కువైందిఅని ప్రజలు విమర్శనలు చేస్తున్నారు ఇతను లేపాక్షి లోని అన్ని వ్యవస్థలనుతన గుప్పెట్లో పెట్టు కొన్నాడని పలువురు బహిరంగంగా ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత ఉన్న ఉన్నతాధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ స్థానిక శాసనసభ్యులు చర్యలు తీసుకొని బినామీ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఈ బినామీ కాంట్రాక్టర్ పై జిల్లా పర్యాటక శాఖ అధికారిని వివరణ కోరగా మేము విచారణ చేస్తాం విచారణలో వేరే వ్యక్తికి కాంట్రాక్టర్ ఇచ్చినట్లు రుజువైతే అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని కాంటాక్టర్ ను తప్పిస్తామని ఆయన సూర్యతో తెలిపారు

# రాజానగరం ఆదికవి నన్నయలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం సదస్సు

### బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు

**తూర్పుగోదావరి /రాజానగరం అక్టోబర్ 08 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నవంబర్ 7,8 తేదీల్లో 'ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం - సదస్సు' నిర్వహిస్తున్నామని, సాంస్కృతిక వైభవాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు సమష్టిగా సహకరించి జయప్రదం చేయాలని వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు తెలిపారు.విశ్వవిద్యాలయంలో మంగళవారం సదస్సు కు సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలు తెలియజేశారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆంగ్ల విభాగం మరియు సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్(కాప్స్) విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 7,8 తేదీల్లో 'ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం - సదస్సు' పేరుతో సదస్సు నిర్వహిస్తున్నారని తెలిపారు. సదస్సుకు కన్వీనర్లుగా ఆచార్య కె శ్రీ రమేష్, ఆచార్య డి జ్యోతిర్మయి డాక్టర్ ఎన్ సజనారాజ్ వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ సెమినార్ లో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మౌలిక ఆస్తిత్వాన్ని ప్రభావితం చేసే అంశాలపై పత్ర




సమర్పణలకు ఆహ్వానిస్తున్నామన్నారు. అవధానం, దండకం, శతకం, పద్యకవిత్వం వంటి సాహిత్య ప్రక్రియలు, కూచిపూడి, ఆంధ్రనాట్యం, దింసా గిరిజన నృత్యాలు వంటి జానపద, సాంప్రదాయ నృత్య రీతుల అవిర్భావం, విస్తృతి పై మరియు ఆంధ్రప్రదేశ్లోని వివిధ జానపద కళారూపాలు- బుర్రకథ. హరికథ, తోలు బొమ్మలాట, తప్పెటగుళ్ళు మొదలైన సాహిత్య జానపద సంస్కృతిక అంశాలపై రచనలకు ఆహ్వానిస్తున్నామన్నారు. అలాగే వ్యవసాయ సంస్కృతి, ఆహారపు అలవాట్లు, వస్త్రరీతులు, శిల్ప నిర్మాణ శాస్త్రాలు, క్రీడలు, పండుగలు, ఉత్సవాలు, హస్త కళారూపాలు, జీవన విలువలు సంస్కరణలు సేవాభావం విశ్వబంధు భావన వంటి సాంస్కృతిక అంశాలపై సదస్సులో చర్చలుజరుగుతా యన్నారు. సూచించిన రుసుము చెల్లించి ఈనెల 25వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, పరిశోధనా పత్రాలు సమర్పించాలని పేర్కొన్నారు. సదస్సుకు సంబంధించిన పూర్తి వివరాలు యూనివర్సిటీ వెబ్సైట్లో పొందుపరిచామని తెలియజేశారు.

# అక్రమమే అయిన...



# అంతా సక్రమమే..!

## ఏజెన్సీ చట్టాలు వారికి చుట్టాలు

- అనుమతులు నిల్...ఆఫర్లు ఫుల్..!
- మౌనముద్రలో ప్రజా సంఘాలు..?
- మిన్నకుండినట్లు ఉంటున్న అధికారులు..!
- గిరిజన ఎమ్మెల్యే చేత గ్రాండ్ ఓపెనింగ్..!
- కార్పొరేట్ మాల్ కు పెద్దన్నల సపోర్ట్ పుష్కలం.
- రాకాసి సంస్థ రాకతో బక్కచిక్కిన చిరువ్యాపారులు..?
- కార్పొరేట్ మాల్ ఓపెనింగ్.. వాహనదారుల ఇక్కట్లు.!
- చేతులెత్తేసిన అధికార యంత్రాంగం
- ట్రాఫిక్ మళ్లించేందుకు తంటాలు





**మణుగూరు అక్టోబర్ 08సూర్య న్యూస్:** ఏజెన్సీలో జరిగే కార్యకలాపాలు అక్రమమే అయిన కొందరికి సక్రమమే అన్నట్లు సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం చెల్లించే జీతాలు చాలవన్నట్లు అనతికాలంలోనే దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దేందుకు తెరచాటు ఒప్పందాలకు తెరలేపుతున్నారు. అర్ధరాత్రి వేళల్లో కూడా దగ్గరుండి ఆ సంస్థకు వ్యవహారాలు చక్కబెట్టడంలో ఓ ప్రధాన పాలనాధికారి తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాలాల్లో వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం సమితి సింగారం గ్రామ పంచాయితీ పరిధిలోని ఏజెన్సి చట్టాలకు విరుద్ధంగా ఎల్.టి.ఆర్ యాక్ట్–1/59, 1/70 చట్టం ప్రకారం 314 సర్వే నెంబర్లో ఓ కార్పొరేట్ షాపింగ్ మాల్ కు జి ప్లస్ 3 అక్రమ బహుళ నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారని సంబంధించిన అధికారుల వ్యవహారశైలిపై అది నుండి ప్రజా సంఘాలు విమర్శిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని పంచాయితీ పరిధిలో ఎటువంటి బహుళ అంతస్థుల నిర్మాణాలకు అనుమతులు లేకపోయినప్పటికి కొందరూ అధికారులు 1/70 చట్టానికి తూట్లు పొడుస్తూ వాళ్ళించే ఆఫర్లకు కక్కుర్తిపడి రాత్రికి రాత్రే నిబంధనలకు నీళ్లు చల్లుతూ అనుమతులు మంజూరు చేశారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



**గిరిజన ఎమ్మెల్యే చేత గ్రాండ్ గా ఓపెనింగ్:-** నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన జి ప్లస్ 3లో ఏర్పాటు చేసిన కార్పొరేట్ వస్త్ర షాపింగ్ మాల్ ను పినపాక నియోజకవర్గం గిరిజన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేత గ్రాండ్ గా సోమవారం ప్రారంభోత్సవం చేయించారు. భవిష్యత్తులో 1/70 చట్టం ద్వారా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్పొరేట్ సంస్థ వారు బహుమతులు అందించి సపర్యలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కార్పొరేట్ షాపింగ్ మాల్స్ వస్తే పోటీతత్వం పెరిగి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వచ్చి పట్టణం మరింత అభివృద్ధి జరుగుతుందని కితాబిచ్చారు.




**పెద్దన్నలు కార్పొరేట్ కు ఫుల్ సపోర్ట్:-** మణుగూరులోని చిరు వస్త్ర వ్యాపారులకు ఎటువంటి కష్టం వచ్చిన అండగా నిలవాల్సిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు కార్పొరేట్ వస్త్ర సముదాయనికి పెద్దన్నల పాత్ర పోషించారు. అధ్యక్ష, కార్యదర్శులు గతంలో కార్పొరేట్ సూపర్ మార్కెట్ వస్తే ఆ యజమానులపై దురుసుగా వ్యవహరించి భయబ్రాంతులకు గురిచేసిన సంఘటనలు కొందరూ ఇంకా నేమర వేసుకుంటున్నారు. అయితే ఇందులో వారు వ్యాపారం చేసే సముదాయాలు ఉన్నాయని, వాటివలన తమ వ్యాపారాలలో నష్టపోతామని నాడు వారి ఉనికిని చాటుకున్నారు. ప్రస్తుతం వారి వ్యాపారాల్లో వస్త్ర షాపింగ్లు లేక పోవడంతో కార్పొరేట్ వస్త్ర సముదాయనికి ఫుల్ సపోర్ట్ అందిస్తూ గుఱ్ఱపు సవారికి పునాదులు వేస్తున్నారు. చిరు వస్త్ర వ్యాపారులు కార్పొరేట్ షాపింగ్ మాల్స్ తో రెండు, మూడు నెలలు వరకు పోటీ ఇవ్వగలమంటున్నారు. కార్పొరేట్ కు అలవాటు పడ్డవారు చిరు వస్త్ర దుకాణాలకు కస్టమర్లు రాక, పెట్టుబడి కోసమని అప్పులు తీసుకున్న వాటిని తీర్చలేక, రూమ్ అద్దెలు, కరెంట్ బిల్లులు, వర్కర్లకు జీతాలు చెల్లించలేని పరిస్థితి వస్తుందని బాధపడుతున్నారు. పెద్దదిక్కుగా ఉండాల్సిన వారు ఎక్కడో ఊరి కానీ ఊరు కార్పొరేట్ మాల్ కు అండదండలు అందించడంలో ఆంతర్యమేమిటని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



**ట్రాఫిక్ తంటాలు..వాహనదారులు ఇక్కట్లు:-** జీవి మాల్ ప్రారంభోత్సవానికి సినీనటి హీరోయిన్ అనసూయ మణుగూరు రాకతో ప్రధాన రహదారి ప్రజలతో రద్దీగా మారింది. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి వాహన దారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇరుకు రహదారి కావడంతో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తంటాలు పడ్డారు. గంటల తరబడి రోడ్డుపై వాహనాలు నిలకడగా నిలిచిపోయాయి. జీవి మాల్ ఓపెనింగ్ కావడంతో షాపింగ్ చేయడానికి వచ్చిన మహిళలు, కస్టమర్లకు వాహనాల పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. మహిళలు షాపింగ్ మాల్ లోపలికి వెళ్ళడానికి గంటల తరబడి ఎండలో నిలబడాల్సి వచ్చింది. వారికి సరైన సదుపాయాలు లేక, ట్రాన్స్ఫార్మర్స్ పక్కనే ఉండడంతో విద్యుత్ షాక్ కు ఎక్కడ గురవుతామోనని భయబ్రాంతులకు గురయ్యారు. కొంతమంది తోపులాటలో కిందపడి గాయాలపాలయ్యారు.





**నిబంధనలకు నీళ్లు:-** ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అతి తక్కువ కాలంలో జి ప్లస్ 3 నిర్మాణం అసంపూర్తి చేసిన కార్పొరేట్ షాపింగ్ మాల్ కు అనుమతులు ఎలా ఇచ్చారని, అనుకోకుండా ఏమైనా జరగరాని ఘటనలు జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని మణుగూరు మండల ప్రజలు అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ షాపింగ్ మాల్ కి, పార్కింగ్ స్థలం లేదు, బయటకు వెళ్లేందుకు ఇరుకు గా మెట్లు కస్టమర్ల రద్దీతో ఒకరినొకరు చొచ్చుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని ఇది ఎప్పటికైనా ప్రమాదం పొంచి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఫైర్ సేఫ్టీ లేదు, బయటకు వెళ్లేందుకు ఒక్కటే మార్గం ఉంది. ఇరుకు సముదాయం అయిన అధికారులు అనుమతులు ఇచ్చారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందే షాపింగ్ మాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి అనుమతుల మంజూరు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.